RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న, కరీంనగర్ సంపుటి :17 సంచిక :291 సోమవారం, ఫిబ్రవరి 16, 2026, పేజీలు -20 వెల :5/-

## హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

సింగపూర్-హైదరాబాద్ విమానంలో బాంబు పెట్టినట్లు మెయిల్
విమానం ల్యాండ్ అవగానే తనిఖీలు చేపట్టిన సిబ్బంది
బాంబు లభ్యం కాకపోవడంతో ఊపిరిపీల్చుకున్న అధికారులు

హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు వచ్చింది. ఈ మేరకు మెయిల్ ద్వారా బెదిరింపు అందింది. 2



# 'నేనే రాజు నేనే మంత్రి' అని ఎందుకు అన్నానంటే..!

● తన వ్యాఖ్యలను వక్రీకరించారన్న ముఖ్యమంత్రి
● గెలుపు, ఓటములకు బాధ్యత తీసుకుంటాననే అలా చెప్పానని వెల్లడి
● తానెప్పుడూ పాలకుడిగా ప్రవర్తించలేదన్న రేవంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక ప్రతినిధి: 'నేనే రాజు నేనే మంత్రి' అంటూ తాను ఇటీవల చేసిన వ్యాఖ్యలపై విపక్ష నాయకులు విమర్శలు గుప్పించడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఇటీవల విలేకరులతో పిచ్చాపాటిగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'నేనే రాజు నేనే మంత్రి' అని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తదితరులు విమర్శలు గుప్పించారు. దీంతో రేవంత్ రెడ్డి తాజాగా ఆ వ్యాఖ్యలపై స్పష్టతను ఇచ్చారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆయన అన్నారు. గెలుపు, ఓటమి అన్నింటికీ తానే బాధ్యత తీసుకుంటాననే ఉద్దేశంలో చెప్పానని ఆయన వెల్లడించారు. కానీ దానిని మరోలా అర్థం చేసుకున్నారని తెలిపారు. -మిగతా2లో

# సీఎం రేవంత్ రెడ్డితో? సీపీఐ నేత పల్లా వెంకటరెడ్డి భేటీ ..



కొత్తగూడెంపై కొనసాగుతున్న ఉత్కంఠ
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిస్థితులపై ఇరువురి మధ్య చర్చ
కొత్తగూడెంలో సమాన స్థాయిలో డివిజన్లు గెలుచుకున్న కాంగ్రెస్, సీపీఐ
కీలకంగా మారిన బీఆర్ఎస్, స్వతంత్ర అభ్యర్థులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీపీఐ రాష్ట్ర నేత పల్లా వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, తాజా రాజకీయ పరిణామాలు, ముఖ్యంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిస్థితులపై చర్చించారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ కూటమి (కాంగ్రెస్-22, సీపీఎం-1) కలిపి 23 డివిజన్లలో విజయం సాధించింది. -మిగతా2లో

# మేయర్ పీఠం ఎవరిది?

## కరీంనగర్‌లో రసవత్తరంగా మారిన రాజకీయం

-కరీంనగర్ కార్పొరేషన్‌లో రసవత్తరంగా మారిన మేయర్ ఎన్నిక
-కాంగ్రెస్ పార్టీలో చేరిన ఐదుగురు స్వతంత్ర, ఇతర పార్టీల కార్పొరేటర్లు
-కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన ఎంఐఎం, మరో స్వతంత్ర కార్పొరేటర్
-అతిపెద్ద పార్టీగా బీజేపీ.. మేయర్ పీఠానికి అవసరమైన బలానికి దూరం

తెలంగాణ పత్రిక ప్రతినిధి: కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, మేయర్ పీఠం ఎవరికి దక్కుతుందనే దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. పలువురు స్వతంత్ర, ఇతర పార్టీల కార్పొరేటర్లు కాంగ్రెస్‌కు మద్దతు పలకడంతో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. -మిగతా2లో




# హంగ్ మున్సిపాలిటీల కోసం కాంగ్రెస్ అరాచకం



● కౌన్సిలర్లను కిడ్నాప్ చేస్తున్నారంటూ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్
● 34 మున్సిపాలిటీల్లో అధికారం కోసం కాంగ్రెస్ అడ్డదారులు తొక్కుతోందంటూ విమర్శలు
● కౌన్సిలర్లను కిడ్నాప్ చేస్తూ, ప్రలోభాలకు గురిచేస్తోందని కేటీఆర్ ఆరోపణ
● సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసమే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: రాష్ట్రంలో ఇటీవల ఎన్నికలు జరిగిన మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడిన 34 చోట్ల అధికారాన్ని చేజిక్కించుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ -మిగతా2లో




# తిప్పిరి తిరుపతి లక్ష్యంగా పోలీసుల వేట

ఏపీ బడ్జెట్‌లో గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసంపై ప్రస్తావన
లొంగిపోయి.. అభివృద్ధిలో భాగస్వాములుకండి
మావోయిస్టు నాయకత్వానికి డీజీపీ శివధర్‌రెడ్డి పిలుపు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: మార్చి ఆఖరు లోపు మావోయిస్టుల కథ ముగించాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆదేశాలు.. అప్పటి వరకు ఒక్కరైనా బతకాలనేది మావోయిస్టు పార్టీ నాయకుల ఆలోచన.. ఈ క్రమంలో ఒక్కొక్క నాయకుడినీ టార్గెట్ చేస్తూ కేంద్ర, రాష్ట్ర పోలీసు దళాలు అడవులను జల్లెడ పడుతున్నాయి. గడువు ముంచుకొస్తున్న క్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవలే రాయ్‌పూర్‌లో వివిధ రాష్ట్రాల పోలీసు -మిగతా2లో

# నిజామాబాద్‌లో బీజేపీ తప్పుకుంది కదా



నిజామాబాద్‌లో తప్పుకుంటున్నట్లు ధర్మపురి అరవింద్ చెప్పారన్న మంత్రి
కరీంనగర్‌లో మెజారిటీ లేకుండా పదవి ఎలా దక్కించుకుంటారని ప్రశ్న
కార్పొరేషన్‌లలో ప్రజాస్వామ్యబద్ధంగా మేయర్‌ను ఎన్నుకుంటారన్న మంత్రి

తెలంగాణ పత్రిక ప్రతినిధి: కరీంనగర్ మేయర్ పదవిపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ పార్టీయే దక్కించుకుంటుందని వ్యాఖ్యానించారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 30, కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9, మజ్లిస్ మూడు, ఇతరులు 10 స్థానాలు దక్కించుకున్నారు. ఇందులో ముగ్గురు ఇప్పటికే బీజేపీలో 2

# మా డబ్బు, గిఫ్ట్‌లు మాకివ్వండి

-ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు బహుమతులు ఇచ్చిన అభ్యర్థులు
-మూడుచింతలపల్లి, మంచిర్యాల, భువనగిరిలో బహుమతులు వెనక్కి అడుగుతున్న అభ్యర్థులు
-ఇంటింటికి తిరిగి వసూలు చేసే ప్రయత్నం 2



# ఇది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది

-తాము రాజకీయ పార్టీగా మారబోతున్నట్లు తెలియగానే బీఆర్ఎస్ ట్రోలింగ్ చేసిందని ఆగ్రహం
-బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికైనా తప్పులను సరిదిద్దుకోవాలని కవిత సూచన
-వడ్డేపల్లిలో ఏఐఎఫ్‌బీ, తెలంగాణ జాగృతి కలిసి విజయం సాధించిందన్న కవిత

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తమ సంస్థ రాజకీయ పార్టీగా మారబోతుందని ప్రకటించగానే బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు తమను ట్రోలింగ్ చేశారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. కానీ తమను లక్ష్యంగా చేసుకున్న వారికి ఒకటే విషయం చెబుతున్నానని, -మిగతా2లో



# అమెరికాలో అదృశ్యమైన భారతీయ విద్యార్థి మృతి



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఆరు రోజుల క్రితం కనిపించకుండా పోయిన భారతీయ విద్యార్థి సాకేత్ శ్రీన్‌వాసయ్య మృత దేహాన్ని గుర్తించినట్లు పోలీసులు -మిగతా2లో

# AI ఇంపాక్ట్ ఎక్స్‌పో 2026..

-ప్రారంభించనున్న ప్రధాని మోదీ




తెలంగాణ పత్రిక ప్రతినిధి: కృత్రిమ మేధ రంగంలో భారత్‌ను ప్రపంచ అగ్రగామిగా నిలిపే దిశగా మరో భారీ అడుగు పడనుంది. సాయంత్రం 5 గంటలకు న్యూఢిల్లీలోని ప్రఖ్యాత భారత్ మండపంలో ప్రధాని నరేంద్ర మోదీ 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో 2026'ను అధికారికంగా ప్రారంభించనున్నారు. -మిగతా2లో

# రష్యా చమురు దిగుమతులను భారత్ నిలిపివేస్తుందా?

తెలంగాణ పత్రిక ప్రతినిధి: రష్యా చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేస్తుందంటూ అమెరికా ప్రకటించిన నేపథ్యంలో భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ తాజాగా స్పందించారు. వ్యూహాత్మక ప్రాముఖ్యత ఉన్న అంశాల్లో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవడమే భారత దేశ విధానమని మంత్రి స్పష్టం చేశారు . జర్మనీలోని ప్రస్తుతం జరుగుతున్న మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో మంత్రి జైశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోళ్లపై విలేకరులు ఆయనను ప్రశ్నించారు. అమెరికాతో కుదిరిన వాణిజ్య -మిగతా2లో



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## తిప్పిరి తిరుపతి లక్ష్యంగా పోలీసుల వేట

-మొదటిపేజీ తరువాయి : గడువు ముంచుకొస్తున్న క్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవలే రాయ్‌పూర్‌లో వివిధ రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులతో సమావేశమై కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. లొంగుబాట్లు లేదా ముగింపు తప్పదనే హెచ్చరిక స్పష్టంగా వెళ్లాలని పేర్కొన్న నేపథ్యంలో తెలంగాణకు చెందిన 15మంది మావోయిస్టు నాయకులు లొంగిపోవాలని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి మరోసారి పిలుపునిచ్చారు. తిప్పిరి తిరుపతితోపాటు ఇతర అగ్రనాయకత్వం లొంగుబాటు అవకాశాన్ని వినియోగించుకుని తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు లొంగిపోయిన మావోయిస్టుల పునరావాసానికి పూర్తి స్థాయి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పునరావాసంతోపాటు సమాజంలో ఆత్మగౌరవంతో బతకడానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రస్తుత మావోయిస్టు పార్టీలో ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, పుసునూరి నరహరి అలియాస్ సంతోష్, ముప్పిడి సాంబయ్య, వార్త శేఖర్, జోడే రత్నబాయి, బడే చొక్కారావు మాత్రమే మిగిలి ఉన్నారని పోలీసులు అంచనా వేస్తున్నారు. వీరు కాకుండా డీసీఎం ఇతర స్థాయి నాయకులైన నక్కా సుశీల, జాడి పుష్ప, భాగ్య, సంగీత, భవానీ, కుంజం ఇడుమల్, అనిల్‌కుమార్ సైతం పోలీసుల వాంటెడ్ జాబితాలో ఉన్నారు. ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి(70) నడవలేని పరిస్థితుల్లో ఉండగా, ఆయనను పార్టీ నాయకత్వం సురక్షిత ప్రాంతంలో ఉంచిందా? లేక నేపాల్ మీదుగా విదేశాలకు పంపించిందా? అనేది తెలియడం లేదు. ఇటీవల పదుల సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయినప్పటికీ గణపతి, రాజిరెడ్డి, జోడేభాయిలకు సంబ?ధించిన సమాచారం తెలియదని చెప్పడం అనుమానాలకు తావిస్తోంది. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ నాయకత్వ బాధ్యతలు వహిస్తున్న తిప్పిరి తిరుపతి, ఆయన వెంట ఉన్న సాయుధ మావోయిస్టులే లక్ష్యంగా పోలీసు బలగాల వేట కొనసాగుతోంది.

## అమెరికాలో అదృశ్యమైన భారతీయ విద్యార్థి మృతి

-మొదటిపేజీ తరువాయి : కాలిఫోర్నియా బర్కిలీ యూనివర్శిటీలో కెమికల్ అండ్ బయోమాలెక్యులర్ ఇంజనీరింగ్ చదువుతున్న కర్నాటకకు చెందిన సాకేత్ ఫిబ్రవరి 9న అదృశ్యమయ్యాడు. అతని మృతదేహాన్ని గుర్తించినట్లు శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత రాయబార కార్యాలయం ధ్రువీకరించింది. వీలైనంత త్వరగా అతని భౌతికకాయాన్ని భారత్‌కు పంపేందుకు ఏర్పాట్లు చేస్తామని ఒక ప్రకటనలో పేర్కొంది. విద్యార్థి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు పేర్కొంది. సాకేత్ చివరిసారిగా యూనివర్సిటీకి కిలోమీటరు దూరంలో కనిపించారని, అనంతరం అదృశ్యమయ్యాడని అధికారులు తెలిపారు. అతని పాస్‌పోర్ట్, ల్యాప్‌టాప్ ఉన్న బ్యాగ్ క్యాంపస్ సమీపంలోని లిట్టెన్ రీజనల్ పార్క్ దగ్గర గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం మృతదేహం లభ్యమైందని అన్నారు.

## ఇది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది

-మొదటిపేజీ తరువాయి :ఇది కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని హెచ్చరించారు. ఇప్పుడే తొందరపడి మాట జారవద్దని, తమపై కారుకూతలు కూయవద్దని బీఆర్ఎస్ వారిని హెచ్చరించారు.ఇప్పటికైనా మీ తప్పులను సరిదిద్దుకోవాలని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు వారు ఉద్యమకారులను కూడా పట్టించుకోలేదని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ, గతంలో 90 శాతం మున్సిపాలిటీలను గెలుచుకున్న బీఆర్ఎస్ ఈసారి 16 స్థానాలకే పరిమితమైందని కవిత గుర్తు చేశారు. ప్రజల మద్దతును ఎందుకు కోల్పోయామో బీఆర్ఎస్ ఆలోచించాలని సూచించారు.

## రష్యా చమురు దిగుమతులను భారత్ నిలిపివేస్తుందా?

-మొదటిపేజీ తరువాయి :ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోళ్లపై విలేకరులు ఆయనను ప్రశ్నించారు. అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందంలో భాగంగా రష్యా చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేయనుందా? అని ప్రశ్నించారు. ఇది దేశ వ్యూహాత్మక నిర్ణయాలపై ప్రభావం చూపుతుందా? అని అడిగారు. ఈ ప్రశ్నలకు మంత్రి జైశంకర్ స్పందిస్తూ ఇంధన కొనుగోళ్ల అంశం సంక్లిష్టమైనదని అన్నారు. ఇతర దేశాల్లోని సంస్థల వలెనే భారతీయ ఇంధన కంపెనీలు కూడా తమ ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటాయని తెలిపారు. ధరలు, ఇంధన లభ్యత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఇక భారత్ ఎల్లప్పుడూ పూర్తి స్వాతంత్ర్యంతో వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. భారత దేశ చరిత్ర చూస్తే ఇది స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. భారత్‌తో కుదిరిన వాణిజ్య ఒప్పందంపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో (ఖీఱఙఱశీ =బఎఱశీ) శనివారం స్పందించారు. రష్యా కొనుగోళ్లను నిలిపివేస్తామంటూ భారత్ తమకు హామీ ఇచ్చిందని అన్నారు. ఈ దిశగా ఐరోపా దేశాలు ఇప్పటికే చర్యలు తీసుకున్నాయని అన్నారు. మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆయన ఈ కామెంట్స్ చేశారు.

## హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

-మొదటిపేజీ తరువాయి : హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు వచ్చింది. ఈ మేరకు మెయిల్ ద్వారా బెదిరింపు అందింది. ఆదివారం ఉదయం సింగపూర్-హైదరాబాద్ విమానంలో బాంబు పెట్టినట్లు మెయిల్ రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. శంషాబాద్ విమానాశ్రయంలో విమానం ల్యాండ్ కాగానే ప్రయాణికులను కిందకు దింపి, తనిఖీలు చేపట్టగా, బాంబు లభ్యం కాలేదు. దీంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఈ బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది, ఎవరు పంపించారు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గత డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు ఈ రెండు నెలల వ్యవధిలో శంషాబాద్ విమానాశ్రయానికి 23 నకిలీ బాంబు బెదిరింపు కాల్స్ వచ్చినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. కొన్ని ఫోన్ కాల్స్ విదేశాల నుంచి వచ్చినట్లు కూడా గుర్తించారు.

## 'నేనే రాజు నేనే మంత్రి' అని ఎందుకు అన్నానంటే..!

-మొదటిపేజీ తరువాయి : సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేను ఎప్పుడూ పాలకుడిగా ప్రవర్తించలేదని, సేవకుడిగానే భావిస్తున్నానని అన్నారు. ప్రజలు తమకు సేవ చేయడానికి ఓటు వేసి గెలిపించారని పేర్కొన్నారు. అందుకే రాజకీయ నాయకులు పాలకులుగా భావించుకోవద్దని, సేవకులుగానే ఉండాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటమిపై విపక్షాలు ప్రజలను నిందిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని తండాలకు బీటీ రోడ్లు వేయాలని ఆదేశాలు ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి తండాలో పాఠశాల భవనాలు ఉండాలని అన్నారు. తండాలకు సోలార్ ప్లాంట్ల ద్వారా కరెంట్ విద్యుత్ ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని అన్నారు. తాము సంక్షేమంతో పాటు విద్యార్థులకు మంచి విద్య కూడా ఇవ్వాలనుకుంటున్నామని అన్నారు. చదువుకుంటేనే మంచి ఉద్యోగాలు, కీలక పదవులు వస్తాయని అన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో సీపీఐ నేత పల్లా వెంకటరెడ్డి భేటీ ..

-మొదటిపేజీ తరువాయి : సీపీఐ 22 స్థానాలు, బీఆర్ఎస్ 8, బీజేపీ 1, స్వతంత్రులు 6 డివిజన్లలో గెలుపొందారు. స్వతంత్రుల్లో ఒకరు సీపీఐకి మద్దతుదారుడిగా ఉండటంతో ఆ పార్టీ బలం 23కు చేరింది. మిగిలిన ఐదుగురు స్వతంత్రుల్లో ముగ్గురు, అలాగే బీఆర్ఎస్ నుంచి గెలిచిన ముగ్గురు సభ్యులు కాంగ్రెస్ కూటమికి మద్దతు తెలపడంతో కూటమి బలం 29కు పెరిగింది. మేయర్ ఎన్నిక సమయంలో కాంగ్రెస్, సీపీఐలు కలిసే నడుస్తాయా లేదా విడిగా వ్యూహం రచిస్తాయా అన్న అంశంపై ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# మేయర్ పీఠం ఎవరిది?

-మొదటిపేజీ తరువాయి : కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, మేయర్ పీఠం ఎవరికి దక్కుతుందనే దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. పలువురు స్వతంత్ర, ఇతర పార్టీల కార్పొరేటర్లు కాంగ్రెస్‌కు మద్దతు పలకడంతో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి చెందిన ఇద్దరు కార్పొరేటర్లు సాయిజ్యోతి, శ్యామలతో పాటు, స్వతంత్రులుగా గెలిచిన కొమరయ్య, నందిని ఉదయ్, మల్లేశం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మొత్తంగా ఐదుగురు కార్పొరేటర్లు హస్తం గూటికి చేరారు. హైదరాబాద్‌లో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఇదే సమయంలో, ఎంఐఎంకు చెందిన ముగ్గురు కార్పొరేటర్లతో పాటు, మరో స్వతంత్ర అభ్యర్థి మాజీద్ హుస్సేన్ కూడా కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. "కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తాము బలంగా నమ్ముతున్నామని, అభివృద్ధిని ఆకాంక్షించే కాంగ్రెస్‌లో చేరామని" పార్టీలో చేరిన కార్పొరేటర్లు తెలిపారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 66 డివిజన్లకు ఎన్నికలు జరిగాయి. ఫలితాల ప్రకారం బీజేపీ 30 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9 సీట్లు సాధించాయి. మిగిలిన సీట్లు ఇండిపెండెంట్లు, ఏఐఎఫ్‌బీ వంటి చిన్న పార్టీలు గెలుచుకున్నాయి. మొత్తం కార్పొరేషన్ బలం 69 (66 ఎన్నికైన సభ్యులు + 3 ఎక్స్‌అఫీషియో సభ్యులు). మేయర్ పదవికి అవసరమైన మెజారిటీ మార్క్ 35. తాజా పరిణామాలతో కాంగ్రెస్ బలం పెరిగింది. అతిపెద్ద పార్టీగా ఉన్నప్పటికీ బీజేపీకి మెజారిటీకి అవసరమైన సంఖ్యాబలం లేదు. దీంతో మేయర్ పీఠం కోసం పోరు హోరాహోరీగా మారింది. మిగిలిన స్వతంత్రులు, ఇతర పార్టీల మద్దతుతో ఎవరు అధికారాన్ని చేజిక్కించుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## హంగ్ మున్సిపాలిటీల కోసం కాంగ్రెస్ అరాచకం: కేటీఆర్

-మొదటిపేజీ తరువాయి :కౌన్సిలర్లను కిడ్నాప్ చేయడం, ప్రలోభ పెట్టడం, ఇళ్లకు పోలీసులను పంపడం, గూండాలను ఉపయోగించడం వంటి చర్యలకు దిగుతోందని ఆయన విమర్శించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సోమవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నిక జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు.కొత్తగూడెం మున్సిపాలిటీలో సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే సీపీఐకి మద్దతిస్తున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. సింగరేణి సంస్థను దోచుకోవడంలో కాంగ్రెస్, బీజేపీ రెండూ భాగస్వాములేనని, సంస్థకు నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. సీపీఐకి అనుబంధంగా ఉన్న ఏఐటీయూసీ కూడా కాంగ్రెస్‌తో పొత్తును ఎలా అంగీకరించిందో అర్థం కావడం లేదని, దీని వెనుక ఎలాంటి ఒత్తిళ్లు ఉన్నాయో తెలియదన్నారు. ఎవరు కలిసినా, కలవకపోయినా సింగరేణి కార్మికుల హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని ఆయన తేల్చిచెప్పారు. గతంలో తమ ప్రభుత్వం గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి, వేలాది మంది గిరిజన యువతకు రాజకీయ అవకాశాలు కల్పించిందని కేటీఆర్ గుర్తుచేశారు. సుమారు 4.5 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనుల భూ హక్కులను కాపాడామని తెలిపారు.

## నిజామాబాద్‌లో బీజేపీ తప్పకుంది కదా

-మొదటిపేజీ తరువాయి : ఇందులో ముగ్గురు ఇప్పటికే బీజేపీలో చేరారు. మేయర్ పదవిని దక్కించుకోవడానికి 34 కౌన్సిలర్ల మద్దతు అవసరం. ఇక్కడ బండి సంజయ్ ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా ఓటు వేయవచ్చు. ఈ క్రమంలో బీజేపీకే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి మాట్లాడుతూ, నిజామాబాద్‌లో మేయర్ పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ధర్మపురి అరవింద్ ప్రకటించారని గుర్తు చేశారు. పూర్తి మెజారిటీ రాకపోవడంతో ఆ నిర్ణయం తీసుకున్నట్లు స్వయంగా ఎంపీ తెలిపారని అన్నారు. కరీంనగర్‌లో మెజారిటీ లేకుండానే మేయర్ పదవి దక్కించుకుంటామని బండి సంజయ్ ఎలా చెబుతారని ప్రశ్నించారు. కార్పొరేషన్‌లలో ప్రజాస్వామ్యబద్ధంగా మేయర్‌ను ఎన్నుకుంటారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున అభివృద్ధికి సహకరిస్తామని, అందరినీ కలుపుకుని మేయర్ పీఠం దక్కించుకోవడానికి ప్రయత్నిస్తామని పొన్నం ప్రభాకర్ అన్నారు. మేయర్ పదవి దక్కించుకోవడానికి బీజేపీ ఎలాంటి ప్రయత్నాలు చేస్తుందో తామూ అదేవిధంగా చేస్తున్నామని అన్నారు. మేయర్, ఛైర్ పర్సన్ పదవుల కోసం క్యాంపు రాజకీయాలు ఉంటాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

## మా డబ్బు, గిఫ్ట్‌లు మాకివ్వండి: ఇంటింటికి వెళ్లి అడుగుతున్న ఓడిపోయిన అభ్యర్థులు

-మొదటిపేజీ తరువాయి : తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోయిన కొందరు అభ్యర్థులు తాము పోలింగ్‌కు ముందు పంచిన నగదు, చీరలు, ఇతర బహుమతులు ఇవ్వాలంటూ ఓటర్లను అడగటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు ఓటర్లను ప్రభావితం చేయడానికి డబ్బుతో పాటు ఇతర బహుమతులు పంచుతుంటారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని మూడుచింతలపల్లి పొన్నాల వార్డులో ఓ అభ్యర్థి తాను పంచిన వాటిని తిరిగివ్వాలని ఓటర్లను అడుగుతున్నారు. ఎన్నికలకు ముందు తాను ఇచ్చిన మందు, చీరలు, డబ్బు తిరిగి ఇవ్వాలని ఈ వార్డులో ఓడిపోయిన ఓ అభ్యర్థి అడుగుతున్నారు. సదరు అభ్యర్థి ఇంటింటికి తిరుగుతూ తన బహుమతులు వసూలు చేసుకునే ప్రయత్నం చేయడం గమనార్హం.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లోని తొమ్మిదవ వార్డులో కూడా ఓ అభ్యర్థి తనకు ఎవరెవరు ఓటు వేశారు, ఎవరు వేయలేదో ఇంటింటికి వెళ్లి లెక్కలు వేసుకుంటున్నారు. తనకు ఓటు వేయని వారు తాను ఇచ్చిన బహుమతులను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి మున్సిపాలిటీలోనూ ఒకటో వార్డులో ఓడిపోయిన ఒక అభ్యర్థి తాను పంచిన చీరలు, హాట్ బాక్సులు తిరిగి ఇవ్వాలని ఇంటింటికి వెళుతున్నారు.

## AI ఇంపాక్ట్ ఎక్స్‌పో 2026..

-మొదటిపేజీ తరువాయి : కృత్రిమ మేధ రంగంలో భారత్‌ను ప్రపంచ అగ్రగామిగా నిలిపే దిశగా మరో భారీ అడుగు పడనుంది. సోమవారం సాయంత్రం 5 గంటలకు న్యూఢిల్లీలోని ప్రఖ్యాత భారత్ మండపంలో ప్రధాని నరేంద్ర మోదీ 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో 2026'ను అధికారికంగా ప్రారంభించనున్నారు.

**ఎక్స్‌పో విశేషాలు:**

ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు ఐదు రోజుల పాటు జరగనున్న ఈ ఎక్స్‌పో, కేవలం ప్రదర్శనగానే కాకుండా 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'తో కలిసి నిర్వహించబడుతోంది. దీని ప్రధాన ఉద్దేశం ఏఐని సామాన్య పౌరుడికి ఉపయోగపడేలా చేయడం, అంతర్జాతీయ భాగస్వామ్యాలను పెంచడం.

అంతర్జాతీయ భాగస్వామ్యం: ఈ ఎక్స్‌పోలో ఆస్ట్రేలియా, జపాన్, రష్యా, యూకే, ఫ్రాన్స్, జర్మనీ సహా 13 దేశాల ప్రత్యేక పెవిలియన్లు ఉండనున్నాయి. స్టార్టప్‌ల సందడి: దేశవ్యాప్తంగా ఉన్న 600కు పైగా హై-పొటెన్షియల్ స్టార్టప్‌లు తమ సరికొత్త ఏఐ ఆవిష్కరణలను ఇక్కడ ప్రదర్శించనున్నాయి. భారీ ప్రదర్శన: దాదాపు 70,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, 300కు పైగా ఎగ్జిబిషన్లు, లైవ్ డెమోలు ఏర్పాటు చేశారు. ముగ్గురు 'చక్రాలు' - థీమ్: ఈ మొత్తం కార్యక్రమం (ప్రజలు), (గ్రహం), (పురోగతి) అనే మూడు ప్రధాన సూత్రాల ఆధారంగా సాగనుంది.

**40 మంది దిగ్గజ సీఈఓలతో మోదీ భేటీ..**

ఈ సమ్మిట్ సందర్భంగా ప్రధాని మోదీ టెక్ ప్రపంచంలోని దిగ్గజాలతో కీలక చర్చలు జరపనున్నారు. శ్యామ్ ఆల్ట్‌మాన్ (ఆజూవఅూ×), బిల్ గేట్స్, డేరియో అమోడెయ్ వంటి సుమారు 40 మంది గ్లోబల్ సీఈఓలతో మోదీ భేటీ కానున్నారు. భారత్‌లో ఏఐ రంగంలో పెట్టుబడులు, రాబోయే ఐదేళ్లలో 17 బిలియన్ డాలర్లకు చేరనున్న భారత ఏఐ మార్కెట్ సామర్థ్యంపై ఈ చర్చలు సాగనున్నాయి. ఎందుకు ఈ ఎక్స్‌పో ముఖ్యం? గ్లోబల్ సౌత్ నాయకత్వం: పారిస్, సియోల్ తర్వాత ఈ స్థాయి సదస్సు భారత్‌లో జరగడం గమనార్హం. ఇది గ్లోబల్ సౌత్ దేశాల తరఫున భారత్ ప్రాతినిధ్యాన్ని చాటి చెబుతోంది. స్వదేశీ మోడల్స్: ఇండియా ఏఐ మిషన్ కింద 22 భారతీయ భాషల్లో శిక్షణ పొందిన 12 దేశీయ ఏఐ మోడల్స్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించే అవకాశం ఉంది. భారీ స్పందన: ఇప్పటికే 2.5 లక్షల మంది సందర్శకులు, అంతర్జాతీయ ప్రతినిధులు ఈ ఈవెంట్ కోసం రిజిస్టర్ చేసుకున్నారు.

# ఏడుపాయల వన దుర్గమాతను కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎస్పి దంపతులు

- ఆలయంలో ప్రత్యేక పూజలు
- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రతా చర్యలు
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 15 ఫిబ్రవరి



శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ మాత ఆలయాన్ని కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఎస్పీ గారికి తీర్థప్రసాదాలు అందజేశారు. శివరాత్రి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు చేపట్టిన భద్రతా చర్యలపై ఎస్పీ అధికారులతో చర్చించారు. క్యూలైన్ల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. భక్తులు శాంతియుతంగా దర్శనం చేసుకోవాలని కోరుతూ, జిల్లా ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# వేములవాడ రాజన్నకు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

వేములవాడ, ఫిబ్రవరి, 15, తెలంగాణ పత్రిక.



మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రభుత్వ ప్రతినిధిగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.మహా శివరాత్రి సందర్భంగా భీమేశ్వరాలయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి సతీసమేతంగా ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుత.రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా మంత్రిగా దక్షిణ కాశి వేములవాడలో పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది..వేములవాడ ప్రాముఖ్యత కలిగిన దేవాలయం.. ఆనాడు వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం పోరాటం చేశాం.. ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేబినెట్ మంత్రులు శాసన సభ్యుడు చొరవ తో వేములవాడ ఆలయం అభివృద్ధి చేస్తున్నాం.వేములవాడ రాజన్న ఆశీర్వాదంతో రాష్ట్రమంతా మంచి వర్షాల,తో పాడి పంటలతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్న..రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ రాజన్న ఆలయం ,సమ్మక్క సారలమ్మ ఆలయం పేదల దేవుడు ప్రజల విశ్వాసం తో ప్రభుత్వం ఈ ఆలయాలను అభివృద్ధి చేస్తుంది. పేదల పట్ల ప్రభుత్వం సానుకూలత గా ఉందని చెప్పడానికి వేములవాడ సమ్మక్క సారలమ్మ ఆలయాల అభివృద్ధి. వేములవాడ రాజన్న ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎలాంటి అవరోధాలు లేకుండా ఉండాలని స్వామివారిని కోరుకుంటున్న.. ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే, ఆది శ్రీనివాస మాట్లాడుతూ.మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు. వేములవాడ పరమ శివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థిస్తున్నా..రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజుల పాటు మహా శివరాత్రి సందర్భంగా వేములవాడ లో ఉత్సవాలు జరుగుతున్నాయి..రాష్ట్ర ప్రభుత్వం నుండి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా సతి సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. వేములవాడ లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి.. భీమేశ్వర ఆలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది.. వేములవాడ రాజన్న ఆలయం దక్షిణ కాశి గా పేరు గాంచింది.. లక్షలాది మంది భక్తుల విశ్వాసం ఉండేలా 150 కోట్ల రూపాయల తో 4 ఎకరాల్లో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి మంత్రులు ఆలయ అభివృద్ధి పై పర్యవేక్షిస్తున్నారు.. మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు..రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంచి పరిపాలన అందిస్తూ పారదర్శక పాలన అందిస్తూ రాబోయే రోజుల్లో ప్రజా పాలన ప్రభుత్వం రావాలని వేడుకుంటున్న.

# భీమేశ్వరస్వామిని దర్శించుకున్న ఇంచార్జి కలెక్టర్

- వైద్య శిబిరం, మే ఐ హెల్ప్ యూ డెస్క్ ల పరిశీలన
- క్యూ లైన్లలోని భక్తులతో మాట్లాడిన ఇంచార్జి కలెక్టర్

వేములవాడ, ఫిబ్రవరి,15, తెలంగాణ పత్రిక.




మహా శివరాత్రి జాతర సందర్భంగా శ్రీ భీమేశ్వర స్వామి వారిని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పూజలు చేశారు. ఆలయం ఆవరణం వద్ద వైద్య శిబిరం, మే ఐ హెల్ప్ యూ డెస్క్ లను పరిశీలించారు. వైద్య శిబిరంలో ఏ ఏ మందులు అందుబాటులో ఉన్నాయో పరిశీలించారు. హెల్ప్ డెస్క్ లో సిబ్బంది తో మాట్లాడారు. అనంతరం క్యూ లైన్ల వద్ద భక్తులతో మాట్లాడి.. ఇక్కడ అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. వాలంటీర్లు నీటిని పంపిణీ చేస్తుండగా, పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది, హెల్ప్ డెస్క్ బాధ్యులకు పలు సూచనలు చేశారు.కమాండ్ కంట్రోల్ రూం పరిశీలన.బీమేశ్వర సదన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే కలిసి పరిశీలించారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఇక్కడ ఆలయ ఈఓ

# అమరజీవి కామ్రేడ్ ఉడతనేని వెంకట్రావు 34 వ వర్ధంతి ఘనంగా నిర్వహించిన సిపిఎం నాయకులు

తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 15



15--2--2026 ఆదివారం నాడు మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో సిపిఎం నాయకులు. అమరజీవి కామ్రేడ్. ఉడుత నేని వెంకట్రావు. 34. వ. వర్ధంతి. జరిగింది. తొలుత. వెంకట్రావు స్మారక స్థూపం వద్ద. పార్టీ జెండాను. మాజీ జిల్లా కమిటీ సభ్యులు. దొడ్డా లక్ష్మి నారాయణ ఎగుర వేశారు. చిత్ర పటానికి. మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు. వేసి ఘనంగా నివాళులు అర్పించారు . తరువాత. శాఖా కార్యదర్శి మండల కమిటీ సభ్యులు. కొలికి పోగు శ్రీనివాసరావు. అధ్యక్షతన జరిగింది. ఈ వర్ధంతి సభలో ముఖ్య అతిథులుగా మోరంపూడి శ్రీనివాస రావు దొడ్డాలక్ష్మినారాయణ లు. మాట్లాడు తూ అమరజీవి ఉడుతనేని వెంకట్రావు గారు ప్రపంచంలో నే మహత్తరమైన సిద్ధాంతం మార్క్సిస్ట్ పార్టీ పార్టీ జెండాను భుజానికి ఎత్తు కొని జీవితాంతం. మోసారు. ఈప్రాంతంలో. సిపిఎం పార్టీ. అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. రైతులు వ్యవసాయ కార్మికులు కార్మికులు. పేదలు. కోసం. వారి వారి. సమస్యల పై మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారు ఆదర్శనీయుడని. మహానుభావులు. ప్రజల మనిషి అని. ఘనంగా. నివాళులు అర్పించారు ఇంకా ఈ సభలో కొలిక్కి పోగు ప్రశాంత్. కొలిక్కి పోగు లచ్చన్న. కొలిక్కి లక్ష్మినారాయణ. రావి వీర. వెంకట కుమార్. బసవా శ్రీనివాసరావు. కే. చిట్యారావు. బోడెం పూడి. సతీష్. తదితరులు పాల్గొన్నారు

# మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు..

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) ఫిబ్రవరి 15



మహాశివరాత్రి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ త్రిపురాంతకేశ్వర అయ్యా సాగర్ క్షేత్రం లోని వీరభద్రస్వామి, శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించడం జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు ఆ పరమశివుని ఆశీస్సులతో పాడిపంటలతో సుఖశాంతులతో ఆనందంగా ఉండాలని ఆ శివున్ని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# వేములవాడలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- టోల్ ఫ్రీ నెంబర్ 18004252038
- భక్తులు సద్వినియోగం చేసుకోవాలి




- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వేములవాడ, ఫిబ్రవరి, 15, తెలంగాణ పత్రిక.

మహాశివరాత్రి జాతరలో భాగంగా వివిధ శాఖల అధికారులను సమ న్వయం చేస్తూ.. భక్తులకు ఇబ్బందు లు లేకుండా అధికారులకు సలహాలు, సూచనలు అందించేందుకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. టోల్ ఫ్రీ నెంబర్ 18004252038. భక్తులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.

# వైభవంగా మల్లికార్జున స్వామి కళ్యాణ్ ఉత్సవం



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 15:

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జగద్గిరిగుట్ట డివిజన్ కొండపై వెలసిన శ్రీశ్రీ శ్రీ మల్లికార్జున స్వామి భ్రమరాంబ కేతమ్మ దేవాలయంలో ఆదివారం 40వ కళ్యాణోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో డివిజన్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం జగద్గిరిగుట్ట డివిజన్ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జెకె. శేఖర్ యాదవ్, అధ్యక్షులు గండి రాజు యాదవ్, కమిటీ సభ్యులు అంజన్ యాదవ్, నర్సింలు, సాయిలు యాదవ్, పి. సమ్మయ్య యాదవ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో ...జగన్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 15:

బంజారా సమాజ ఆరాధ్య దైవసమానుడైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో నిర్వహించిన జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ జగన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ జీవితం సమాజానికి శాశ్వత మార్గదర్శకమని అన్నారు. ఆయన బోధనలు ఆదివాసీ, గిరిజన వర్గాల అభ్యున్నతికి దిశానిర్దేశం చేశాయని, సమానత్వం, సామాజిక న్యాయం, ఐక్యత వంటి విలువలను ప్రజల్లో నాటాయని పేర్కొన్నారు. యువత మహారాజ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ హితానికి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నాయక్, నర్సింగ్ నాయక్, తారా సింగ్, సునీత భాయ్, వెంకటేష్, మనోజ్ సింగ్, బాబు నాయక్, సంఘంసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**డిప్యూటీ కలెక్టర్ మరియు సమర్థ అధికారి (NSEL), ముంబై కార్యాలయం**
2వ అంతస్తు, డి.డి. భవనం, MPID-NSEL బ్రాంచ్ ఓల్డ్ కస్టమ్ హౌస్, ముంబై 400001.
ఆన్‌లైన్ వేలం నోటీసు

**విక్రయ నోటీసు**

**గౌరవనీయులైన సుప్రీంకోర్టు కమిటీ ఆదేశం**

గౌరవనీయులైన భారత సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సుప్రీంకోర్టు కమిటీ (ఇకపై "SCC" అని పిలుస్తారు) 14.09.2025 & 15.12.2025 తేదీలలో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, 04.05.2022 తేదీ రిట్ పిటిషన్ (సివిల్) నం. 995/2019 లో ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం, "ఎక్కడ ఉందో అలాగే ఉంది" అనే ప్రాతిపదికన కాంపిటెంట్ అథారిటీ (ఇకపై "CA" అని పిలుస్తారు) ద్వారా ఇ-వేలం ద్వారా కింద పేర్కొన్న అటాచ్ చేసిన ఆస్తిని విక్రయించడంలో సహాయం చేయడానికి SCC నీలామి ఆక్షనీర్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇకపై "ఏజెన్సీ" అని పిలుస్తారు)ను నియమించింది.

"CA" ఇందుమూలంగా ఉద్దేశించిన బిడ్డర్ల నుండి బిడ్లను ఆహ్వానిస్తోంది, ఆస్తి అమ్మకం కోసం NEFT/RTGS ద్వారా చెల్లించాల్సిన ఆస్తికి ఎర్నెస్ట్ మనీగా దిగువ పట్టికలో పేర్కొన్న విధంగా బిడ్ డిపాజిట్‌తో సహా:

| Sr. No. | ఆస్తి రకం / స్థానం | ఆస్తి వివరాలు | విస్తీర్ణం | కనీస ధర (రూ.) | ఈఎండీ మొత్తం (రూ.) |
|---|---|---|---|---|---|
| 1 | తెలంగాణలో ప్లాట్ & భవనం (P-10213) | రెసిడెన్షియల్ హౌస్ ప్రాపర్టీ, ప్లాట్ నెం: 39, సైట్ నెం: 89, సాయి పవన్ హిల్స్ వద్ద, కోహెడ విల్, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ పెద్ద అంబర్‌పేట్, తెలంగాణ-501505 అక్షాంశం: 17.29215411456648; రేఖాంశం: 78.65108716639914 | 400 చదరపు గజాలు లేదా 334.4 చదరపు మీటర్లు | 80,76,680, | 8,07,668 |
| 2 | తెలంగాణలో ప్లాట్ (P-10214) | ఓపెన్ ప్లాట్ నెం:112 (పశ్చిమ) &: 112 (ఇ), సై నెం. 89 సాయి పవన్ హిల్స్ వద్ద, కోహెడ విల్, హయత్ నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-501505 అక్షాంశం: 17.29215411456648; రేఖాంశం: 78.65108716639914 | 200 చదరపు గజాలు లేదా 167.23 చదరపు మీటర్లు | 20,83,686 | 2,08,369 |
| 3 | తెలంగాణలో వాణిజ్య/ కార్యాలయం (P-10216) | ఆఫీస్ పోర్షన్ నెం:101, ఎంపెస్ కోర్ట్, బేరింగ్ మెచ్ నెం: 6-2-30/B/101, ఖైరతాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500004 అక్షాంశం: 17.403900 రేఖాంశం: 78.461600; | 1244 చదరపు అడుగులు లేదా 115.57 చదరపు మీటర్లు | 1,30,08,559 | 13,00,856 |
| 4 | తెలంగాణలో వాణిజ్య/ కార్యాలయం (P-10225) | ఆఫీస్ నెం: 102, ఎంపెస్ కోర్ట్, ఖైరతాబాద్, హైదరాబాద్, తెలంగాణ 500004 అక్షాంశం: 17.403900; రేఖాంశం: 78.461600 | 970 చదరపు అడుగులు లేదా 90.12 చదరపు మీటర్లు. | 1,01,43,907 | 10,14,391 |
| 5 | తెలంగాణలో ప్లాట్ (P-11835) | ప్లాట్ నెం: 263, సైట్ నెం: 89, సాయి పవన్ హిల్స్ వద్ద, కోహెడ గ్రామం, హయత్ నగర్, రంగారెడ్డి జిల్లా, పెడ అంబర్ పేట్ తెలంగాణ-501505 అక్షాంశం: 17.29105143895736; రేఖాంశం: 78.65133525252483 | 200 చదరపు అడుగులు లేదా 167.23చదరపు మీటర్లు. | 20,83,686 | 2,08,369 |

ఈఎండీ సమర్పణకు చివరి తేదీ: 06 మార్చి 2026 సాయంత్రం 5:00 గంటల వరకు
ఈ-వేలం తేదీ: 13 మార్చి 2026 మధ్యాహ్నం 3:00 గంటల నుండి 4:00 గంటల వరకు

ఇ-వేలంలో పాల్గొనడానికి ఆసక్తిగల బిడ్డర్లను ఇందుమూలంగా ఆహ్వానిస్తున్నాము. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు మరియు వేలం షెడ్యూల్ వేలం పోర్టల్ www.neelami.co.inలో అందుబాటులో ఉన్నాయి. ఆసక్తిగల బిడ్డర్లు నమోదు చేసుకోవడానికి మరియు పాల్గొనడానికి పోర్టల్‌ను సందర్శించవచ్చు. ఏదైనా సహాయం లేదా సందేహాల కోసం, ఉద్దేశించిన బిడ్డర్లు నీలామి ఆక్షనీర్ ప్రైవేట్ లిమిటెడ్‌ను auction@neelami.co.in వద్ద ఈ-మెయిల్ ద్వారా లేదా +91 82915 10300 వాట్సాప్ +91 82915 10400 నంబర్లలో సంప్రదించవచ్చు.

స్థలం: ముంబై
తేదీ: 13 ఫిబ్రవరి 2026

డిప్యూటీ కలెక్టర్ మరియు
కాంపిటెంట్ అథారిటీ (NSEL), ముంబై

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# హరహర మహాదేవ శంభో శంకర

- గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు
- శివ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15,(తెలంగాణ పత్రిక )



మహా శివరాత్రి పురస్కరించుకొని ఆదివారం మంచిర్యాల పట్టణం సమీపం లోని గోదావరి నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. గోదావరి సమీపంలో ఉన్న గౌతమేశ్వర ఆలయంలో భక్తులు దైవ దర్శనం చేసుకుని, ఆలయంలో ఉన్నటువంటి మహాశివునికి అభిషేకం నిర్వహించారు. గోదావరిలో పుణ్యా స్నానాలు ఆచరించే భక్తులకు వివిధ స్వచ్ఛంద సంస్థలు అల్పాహారం, మజ్జిగ, మంచినీరు అందజేశారు. ఉదయం నుండే జిల్లాలోని ప్రముఖ దేవాలయాలైన బెల్లంపల్లిలోని బుగ్గ గట్టు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, వేలాల గట్టు మల్లన్న స్వామి ఆలయం, కత్తెరసాల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం తో పాటు వివిధ ఆలయాల్లో భక్తులు ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆలయాలన్ని శివానామస్మరణతో మర్మోగాయి. పలు దేవాలయాల్లో శివ పార్వతుల కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛసంఘటనలు జరగకుండా పట్టణ సిఐ ప్రమోద్ రావు పటిష్ట బందోబస్తూ ఏర్పాటు చేశారు.

## లక్ష్మీపూర్ గ్రామంలో గ్రామ దేవాలయ పల్లాకి ఏర్పాటు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15, తెలంగాణ పత్రిక

బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన శ్రీ పాకాల మోహన్ రెడ్డి, పుష్పలత తమ అపార భక్తి, అచంచల విశ్వాసం మరియు సమాజ సేవా స్ఫూర్తితో గ్రామ దేవాలయ పల్లాకి ఏర్పాటుకు మొత్తం రూ. 65,000/- (అరవై ఐదువేలరూపాయలు) ఖర్చు చేసి మహత్తరమైన సేవను అందించారు. వారి ఈ ఉదార దానం గ్రామ ఆధ్యాత్మిక చైతన్యానికి మరింత బలాన్నిచ్చి, ధార్మిక కార్యక్రమాలకు కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ఇలాంటి సత్కార్యాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ, భక్తి మార్గంలో నడిచే ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తాయి. సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకొని చేసిన ఈ పుణ్యకార్యం ఫలితంగా దేవుని కృపాకటాక్షాలు వారికి మరియు వారి కుటుంబ సభ్యులందరికీ ఎల్లప్పుడూ లభించి, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖశాంతులను ప్రసాదించుగాక అని గ్రామస్తులందరూ హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నారు.

# కన్నుల పండువగ మహాశివరాత్రి

- శివలింగాన్ని దర్శించుకున్న భక్తులు
- భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు





ముధోల్,ఫిబ్రవరి15(తెలంగాణ పత్రిక)

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ పశుపతి నాథ్ ఆలయంలో ఆదివారం మహాశివరాత్రి కన్నుల పండుగ జరిగింది. వేకువజామున ఆలయ పూజారి ప్రణీత్ ఆధ్వర్యంలో పూజారులు వేద మంత్రోచ్ఛరణాల మధ్య శివలింగానికి పంచామృతాలతో అభిషేకాన్ని చేపట్టి బిల్వర్చన చేశారు. దీంతో శివరాత్రి పండుగ సందర్భంగా భక్తులు ఉపవాస దీక్షలను చేపట్టి పవిత్ర శివలింగానికి దర్శనానికి అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులనుతీర్చుకున్నారు. అదే విధంగా స్థానిక జటా శంకరాలయం, మండలంలోని ఆయా గ్రామాల్లో హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజ లను చేశారు. దీంతో భక్తులు ఆదివారం ఉపవాస దీక్షలను చేపట్టి రాత్రి జాగరణ చేసి సోమవారం ఉపవాసలను విరమించనున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాట్లను చేసినట్లు వీడీసీ అధ్యక్షులు విట్ఠల్, కోశాధికారి జిందంవార్ వెంకటేష్, సహా కోశాధికారి దశరథ్ తెలిపారు. ముధోల్ సీఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్సై పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నీలోజిపల్లిలో శివ పంచాయతన ఆంజనేయ స్వామి దేవాలయంలో మహాశివ రాత్రి ఉత్సవాలు

- గురువారం స్వామివారి కళ్యాణ మహోత్సవం
- నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలోని శ్రీ నీలకంఠేశ్వర శివ పంచాయతన ఆంజనేయ స్వామి దేవాలయంలో మహాశివ రాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్, దేవాలయ కమిటీ తెలిపిన ప్రకారం, ఉదయం 8:00 గంటలకు లఘున్యాస పూర్వక అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, రాత్రి 11:30 గంటలకు లింగోద్భవ కాలమున మహాన్యాస పూర్వక అభిషేకాలు వైభవంగా నిర్వహించారు. అలాగే గురువారం ఉదయం 9:00 గంటలకు నూతనంగా తయారు చేసిన భవాని సమేత నీలకంఠేశ్వర స్వామి ఉత్సవమూర్తులకు ప్రాణ ప్రతిష్ట, హవన కార్యక్రమాలు,



అనంతరం అభిజిత్ లగ్నంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# చెరువును మింగేస్తున్న మురుగు...

- మధ్యలోనే ఆగిపోయిన డ్రైనేజీ పనులు
- పర్యావరణం, ప్రజారోగ్యానికి పెను ప్రమాదం
- చెరువులోకి నేరుగా చేరుతున్న మురుగునీరు
- విపరీతంగా పెరిగిన గుర్రపుడెక్క
- దోమల బెడదతో డెంగ్యూ ముప్పు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 15:

ఒకవైపు నగరాన్ని హరితవనాలుగా మార్చాలని ప్రభుత్వాలు ప్రకటనలు చేస్తుంటే, మరోవైపు ప్రగతినగర్ చెరువు మురుగునీటిలో మునిగి పోతోంది. చెరువును కాలుష్యం నుంచి రక్షించాల్సిన డ్రైనేజీ డైవర్షన్ పైప్‌లైన్ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో మురుగునీరు నేరుగా చెరువులోకి చేరుతోంది. దీనివల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతిని, వేలాది మంది ఆరోగ్యాలపై ముప్పు పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రగతినగర్ పరిధిలో ఉన్న ప్రగతినగర్ చెరువు (అంబీర్ చెరువు)ను కాపాడేందుకు గతంలో చేపట్టిన డ్రైనేజీ డైవర్షన్ పైప్‌లైన్ ప్రాజెక్టు నేడు నిర్లక్ష్యానికి ప్రతీకగా మారింది. కాలనీల నుంచి వచ్చే మురుగునీరు చెరువులో కలవకుండా మళ్లించాల్సిన ఈ కీలక పనులు నెలల తరబడి నిలిచిపోవడంతో చెరువు నేరుగా మురుగు నీటి కూపంగా మారుతోంది. పనులు పూర్తికాకపోవడంతో చెరువులో గుర్రపుడెక్క విపరీతంగా పెరిగి, నీటి నిల్వ సామర్థ్యం క్రమంగా తగ్గిపోతోంది. ఒకప్పుడు ప్రాంతానికి జీవనాధారంగా నిలిచిన చెరువు నేడు తన ఉనికినే కోల్పోయే పరిస్థితికి చేరుకుందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. మరోవైపు చెరువులో నిలిచిపోయిన మురుగునీటి కారణంగా ప్రగతినగర్‌తో పాటు పరిసర కాలనీల్లో దోమల బెడద భరించలేనంతగా పెరిగింది. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం పొంచి ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు, వృద్ధులు తీవ్ర అనారోగ్యానికి గురయ్యే అవకాశముందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. డ్రైనేజీ పైప్‌లైన్ పనుల కోసం తవ్విన రోడ్లను అలాగే వదిలేయడం వల్ల రవాణా వ్యవస్థ అస్తవ్యస్తమైంది. రోడ్ల విస్తరణ ఆగిపోవడంతో పాటు ప్రమాదాలు పెరుగుతున్నాయని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలల క్రితం ఇరిగేషన్ అధికారులు సమావేశం ఏర్పాటు చేసి స్థానిక నాయకులతో చర్చలు నిర్వహించినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన నిర్ణయాలు



తీసుకోకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. పనులు ఎందుకు ఆగిపోయాయనే విషయంపై నిధుల కొరతా? కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా? అన్న ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. ఈ అంశం పై తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నగేష్ ముదిరాజ్ స్పందిస్తూ, వర్షాకాలం ప్రారంభమయ్యేలోగా పనులు పూర్తి చేయకపోతే పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని హెచ్చరించారు. తక్షణమే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్వయంగా రంగంలోకి దిగి, నిలిచిపోయిన డ్రైనేజీ పైప్‌లైన్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రగతినగర్ చెరువును కాపాడటం అంటే కేవలం ఒక జలాశయాన్ని రక్షించడం కాదని, వేలాది కుటుంబాల ఆరోగ్యాన్ని, నగర భవిష్యత్తును కాపాడటమేనని ఆయన స్పష్టం చేశారు.

# మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకి ఐదుగురు స్వతంత్ర కార్పొరేటర్లు

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం : కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా విజయం సాధించిన ఐదుగురు కార్పొరేటర్లు ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఖమ్మంలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. మంత్రి పొంగులేటి సమక్షంలో వీరంతా కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో 1వ డివిజన్ కార్పొరేటర్ సీరపు సుగుణ, 13వ డివిజన్ కార్పొరేటర్ తలుగు శాంతా, 34వ డివిజన్ కార్పొరేటర్ బట్టు విజయలక్ష్మి, 42వ డివిజన్ కార్పొరేటర్ దున్నపోతుల మణి, 48వ డివిజన్ కార్పొరేటర్ ధర్మసోత్ నరేష్ ఉన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఈ



సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన ఆరాధ్య దేవుడు సంత్ సేవాలాల్ మహారాజ్

- కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) ఫిబ్రవరి 15

కడ్తాల్ మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు గిరిజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గొప్ప ఆధ్యాత్మిక వేత్త అన్ని గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ హయాంలో గిరిజన సేవాలాల్ మహారాజ్ భవనం రాష్ట్ర రాజధానిలో నిర్మించడం జరిగింది సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా జరుపు కోవడానికి అవకాశం కల్పించింది అదేవిధంగా తండాలను గ్రామపంచాయతీలు చేయడంతో పాటు గిరిజనుకు 10శాతం రిజర్వేషన్ తో పాటు అభ్యున్నతికి ఎంతో కృషి చేయడం జరిగిందని గుర్తు చేశారు. అదే విధంగా గిరిజనుల సంక్షేమానికి



బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని తెలిపారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ దేశం గర్వించదగ్గ ఆధ్యాత్మిక వేత్త అని ఆయన సూచించిన మార్గంలో అందరూ ముందుకు సాగాలని సూచించారు. గిరిజనులలో అభ్యున్నతికి సేవాలాల్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిరిజన రాష్ట్ర నాయకులు గిరిజన సంఘాలు నాయకులు యువకులు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కలిసిన 8వ వార్డు కౌన్సిలర్ కోడలా లలిత గణేష్ యాదవ్

- కాంగ్రెస్ పార్టీ కండువా వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే కసిరెడ్డి

ఫిబ్రవరి 15 తెలంగాణ పత్రిక



కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా ఎనిమిదో వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి కోడెల లలిత గణేష్ యాదవ్ గెలుపొందారు. గణేష్ యాదవ్ గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ చురుకైన కార్యకర్తగా పనిచేశారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో దిగారు. బిజెపి అభ్యర్థి పై స్వతంత్ర అభ్యర్థి కోడెల లలిత గణేష్ యాదవ్ 16 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని లలిత గణేష్ యాదవ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య ,వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ మనీలా యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు అలీ తదితరులు పాల్గొన్నారు.

# మానవ జీవితానికి సార్ధకత సేవా మార్గమే

- జన్మదినం సందర్భంగా 80 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు

కామారెడ్డి ,ఫిబ్రవరి 15, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కేబీసీ రక్తనిధి కేంద్రంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తన జన్మదినం సందర్భంగా 80 వ సారి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007వ సంవత్సరంలో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేసి నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తాన్ని అందజేయడం కోసం కృషి చేస్తున్నామని, ఇప్పటివరకు 25 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని, తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఐదు వేలకు పైగా యూనిట్లను సేకరించి భారతదేశంలోనే తక్కువ సమయంలో ఎక్కువ యూనిట్ల రక్తాన్ని సేకరించిన సంస్థగా గుర్తింపు పొందడం జరిగిందని అన్నారు.మానవ జీవితానికి సార్ధకత సేవా మార్గమే అని ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు, మనం నిస్వార్ధంగా చేసే సేవయే మనకు ఆ భగవత్ అనుగ్రహాన్ని మరింతగా దగ్గరకు చేస్తుందని యువత సామాజిక సేవలో భాగస్వాములు కావాలని



అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, జమీల్ హైమద్, డాక్టర్ వేద ప్రకాష్,పర్ష వెంకటరమణ లు పాల్గొన్నారు.

# శివరాత్రి పర్వదినాన భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు

- కోరిన కోర్కెలు తీర్చే భోళా శంకరుడి దర్శనానికి బారులుతీరిన భక్తులు.
- సీతంపేట, బయ్యారం శివాలయాల్లో భక్తుల పూజలు.
- తూర్పు ముఖమున గోదావరి నది ప్రవహించడం విశేషం.

ఫిబ్రవరి 15, తెలంగాణ పత్రిక ,పినపాక.

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పినపాక మండల వ్యాప్తంగా చింతల బయ్యారం, సీతంపేట, జానంపేట,దుగినేపల్లి,గొట్టెల్ల శివాలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి. హర హర మహాదేవ..శంభోశంకర..ఓం నమ: శివాయ అంటూ శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. శివపార్వతుల ను పట్టు వస్త్రాలతో అలంకరించారు.ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్ళు వేశారు. కళ్యాణ మండపాన్ని పచ్చిపూలతో అలంకరించారు. భక్తులు తెల్లవారు జాము నుంచే ఆలయాలకు తరలివచ్చి శివపార్వతులను దర్శించుకున్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు నిష్టగా ఉపవాస దీక్షలు చేపట్టారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు శివపార్వతులను స్మరిస్తూ ఉపవాసం చేస్తారు.గోదావరి తీరాన స్నానమాచరించే భక్తుల కోసం మహిళలకు స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశారు.ఆధ్యాత్మికత ఉట్టిపడేలా శివార్చన జరిగింది. సాయంత్రం పలు రకాల పండ్లు సేవించి ఉపవాసాన్ని విడవనున్నారు. రాత్రంతా జాగారం చేస్తూ పరమ శివున్ని స్మరించుకున్నారు.పవిత్ర గౌతమి గోదావరి తీరాన తూర్పు ముఖమున గోదావరి నది ప్రవహించడం విశేషం. ఉదయించే సూర్య కిరణాలు వెండి నాగుపడగల శివలింగాన్ని తాకుతూ ప్రసరిస్తాయి. ముఖ్యంగా చింతల బయ్యారం



గ్రామంలో గోదావరి నది తీరాన పురాతన కాలంనాటి చారిత్రకమైన స్వయంభుగా వెలసిన శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులు వేల సంఖ్యలో తిలకించారు. తెల్లవారి జామున 4 గంటల నుంచి ఆ పరమశివుని దర్శించు కునేందుకు శివాలయంలో భక్తులు క్యూ లైన్లుకట్టారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాల వద్ద పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా చింతల బయ్యారం, సీతంపేట శివపార్వతుల సన్నిధిలో భక్తుల తాకిడి ఎక్కువగా కనిపించింది.

# కాంగ్రెస్ హయాంలోనే ఏడుపాయల అభివృద్ధి

- వనదుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి
- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే రోహిత్ రావు
- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, అధికారులు
- ఏడుపాయల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

మెదక్ జిల్లా పాపన్నపేట ప్రతినిధి ఫిబ్రవరి15:(తెలంగాణ పత్రిక )

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఏడుపాయల అభివృద్ధి జరిగిందని, కోట్లాది రూపాయలు మంజూరు చేయించి జాతరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఏడుపాయల వనదుర్గమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షం గా ఉండాలని, పాడి, పశు సంపద వృద్ధి చెంది ఆర్థికాభివృద్ధిని సాధించాలని ఆ వనదుర్గమ్మ తల్లిని వేడుకున్నట్లు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. ఆదివారం మహాశివరాత్రి రోజున అమ్మవారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రోహిత్ రావు శివాని దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి జాతర ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వనదుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంజీరా నదీ పాయలో ఏర్పాటు చేసిన శివయ్య విగ్రహం సెట్టింగ్ వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి జాతర ప్రారంభించారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసిన అనంతరం ఆలయ ఈవో వీరేశం ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. అనంతరం రోహిత్ రావు మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షిం చాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో



ఏడుపాయలను అభివృద్ధి చేసేందుకు గాను సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఏడుపాయలను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని, మూడు రోజులపాటు కలెక్టర్, జిల్లా యంత్రాంగం అనునిత్యం అందుబాటులో ఉంటూ పర్యవేక్షిస్తారని, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా జాతర విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏడుపాయల జాతరలో ఆధ్యాత్మిక భావన ఉట్టిపడేలా ఏర్పాట్లు చేశామన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ మహా జాతరలో తొలి రోజు మహాశివరాత్రి సందర్భంగా ప్రారంభమైన ఈ జాతర కోసం భక్తిపారవశ్యంతో ఆధ్యాత్మిక చింతనతో భక్తుల తాకిడి క్రమేపి పెరుగుతుందని, ఆ వనదుర్గ అమ్మవారిని దర్శించుకుని భక్తులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాల తో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ నగేష్, నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

తెలంగాణ పత్రిక: వర్ని మండలం ఫిబ్రవరి:15.

నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలోని సత్యనారాయణపురం పరిధిలో గల సేవాలాల్ తాండా, డిపో తాండాల్లో బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఆదివారం రోజు గిరిజన సంఘ మండల అధ్యక్షులు గంగారం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. బంజారా సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా గిరిజన సోదరులు భక్తిశ్రద్ధలతో సేవాలాల్ జయంతి ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకుని తాండా యువకులు, బంజారా సోదరులు డీజే పాటల హోరులో ద్విచక్ర వాహనాలపై భారీ ర్యాలీ నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ జయహో అన్న నినాదాలతో వర్ని మండలం మార్మోగింది. అనంతరం సత్యనారాయణపురం సుభాష్ చంద్రబోస్ కూడలి వద్ద బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు గంగారం ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి ధూప, దీప, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం సమాజానికి ఆదర్శనీయమని కొనియా డారు. డీజే ఆటపాటలతో బంజారా సోదరులు సందడి చేయగా, ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరిసింది. సేవాలాల్ జయంతి వేడుక బంజారా సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని బంజారా సోదరులో



ఆనందాన్ని నింపడం హర్షించదగ్గ విషయం. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు గంగారం, కార్యదర్శి సరిచంద్, జిల్లా యువ అధ్యక్షులు పి. శ్రీను, యువ ఉపాధ్యక్షులు రమేష్, కార్యదర్శి నరేష్, డివిజన్ అధ్యక్షులు రవి, మాజీ జడ్పీటీసీ రంజానా నాయక్, ఉపాధ్యక్షులు బలరామ్ సంకోర, అధ్యక్షులు బలరామ్ సైద్ పూర్, సెక్రెటరీ కైలాస్, క్యాషియర్ వసంత్, తగిలేపల్లి తాండా సర్పంచ్ బలరామ్, వివిధ తాండాల నాయక్ లు, కరోబారులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు మరియు తాండా పెద్దలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష 50 వేల తో ఆలయం చుట్టూ సీసీ కాంక్రీట్ - సందడి శోభన్ రెడ్డి

- ఉగాది పండుగలోపు పూర్తి చేస్తానన్న శోభన్ రెడ్డి



అమంగల్లు పిబ్రవరి 15 తెలంగాణ పత్రిక

నాగర్ కర్నూలు జిల్లా చారకొండ మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామం లో సందడి శోభన్ బాబు శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి నీ దర్శించుకుని దేవాల యాన్ని పరిశీలించి, దేవాలయం చుట్టూ మట్టి, చెట్లు, ముళ్ళు ఉండడంతో అది గమనించి దేవాలయం చుట్టూ సుమారు లక్ష యాభై వేల రూపాయలతో సాఫీగా ఉండడానికి గురుచుత్తు ప్రదక్షిణ చేయడానికి ఇబ్బంది అవుతుండడంతో, బేస్మెంట్, సిసి కాంక్రీట్ ఒక నెల లోపలనే చేస్తానని ఆయన అన్నారు. మహిమగల శ్రీ ఆంజనేయస్వామి కోరిన మొక్కును వెంటనే నెరవేర్చే మన ఊరి శ్రీ ఆంజనేయ స్వామి అభివృద్ధికి ఆయన ఆలయానికి నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. చంద్రాయన పల్లి గ్రామ ప్రజలు, యువకులు అందరూ ఆదర్శ గ్రామంగా ఎదగడానికి అందరూ సహకరి ంచాలి, గ్రామ అభివృద్ధికి అందరూ భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలికేశ్వరం శంకర్ ముదిరాజ్, మాజీ ఎంపీపీ వైస్ చైర్మన్ బాధగోని సాంబయ్య గౌడ్, ఉప సర్పంచ్ దేరంగుల వెంకటయ్య, టిపియుఎస్ ,స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కొంగరి శివశంకర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చిలికేశ్వరం నారయ్య, ఉపాధ్యక్షుడు కొట్ర సురేష్, వార్డ్ మెంబర్ జమ్ముల బాలచంద్రి, జమ్ముల నిరంజన్, గడ్డమీద బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అష్ట శివాలయంలో భక్తుల పూజలు



ముధోల్:ఫిబ్రవరి15(తెలంగాణ పత్రిక)

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని అష్ట గ్రామం లో గల శివాలయంలో శివలింగానికి భక్తులు ఆదివారం పూజలను నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పూజారులు సునీల్ దత్తు, సట్ల గంగ ప్రసాద్ లు ఉదయాన్నే శివలింగానికి అభిషేకం, పాలు పువ్వులు, బిల్వార్చనతో ముస్తాబు చేసి వేద మంత్రోచ్చారణ మధ్య పూజలను చేశారు. దీంతో అష్ట గ్రామం తో పాటు మండలంలోని ఆయా గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో శివలింగాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రావుల లావణ్య-శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహా శివరాత్రి పురస్కరించుకొని సాయంత్రం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఉంటుందని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. దీంతో సోమవారం ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని పేర్కొన్నారు.

## సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15, తెలంగాణ పత్రిక

వేములవాడ మహా శివరాత్రి జాతర, మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలోజిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం (రేపటి ఈ నెల 16వ తేదీ) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. అధికారులు అందరూ వేములవాడ మహా శివరాత్రి జాతర, ఎన్నికల విధుల్లో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు గమనించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

## దోమకొండ లో షబ్బీర్ అలీ పుట్టినరోజు వేడుకలు



కామారెడ్డి ,ఫిబ్రవరి 15, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పుట్టినరోజు వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భం గా కేకు కట్ చేసి అనంతరెడ్డి పలువురు నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా నాయకులు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు తిరుమల గౌడ్ సర్పంచ్ ఐరేని నరసయ్య. పట్టణాధ్యక్షుడు మధు. ఆసబోయిన శ్రీను. నల్లపు శ్రీనివాస్ తాటిపల్లి శ్రీకాంత్. స్వామి. శంకర్ రెడ్డి. నర్సారెడ్డి. గోపాల్ రెడ్డి నరేష్. మల్లేష్ యాదవ్. మహమ్మద్ రాజేందర్. శమీ కలీం కిష్టారెడ్డి. నాగరాజ్. హైమద్. బాలరాజ్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మల్లప్ప గుట్ట కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సుంకిరెడ్డి

– శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ వేడుకలు



తెలంగాణ పత్రిక (ఫిబ్రవరి 15) కల్వకుర్తి ప్రతినిధి

తలకొండపల్లి మండలం మల్లప్పగుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు పాండు రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, డిసిసి నాయకులు, గూడూరు శ్రీనివాస్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో యువకుడి దారుణ హత్య

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 15



జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన విశ్వనాథ్‌ను గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు కత్రలతో విచక్షణారహితంగా దాడి చేసి, నడిరోడ్డుపైనే దారుణంగా హత మార్చారు. తీవ్ర గాయాలతో కుప్పకూలిన విశ్వనాథ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పండుగ రోజు రాత్రి వేళ బైపాస్ రోడ్డుపై ఇంతటి ఘోరం జరగడం ప్రజలను భయాందోళనకు గురిచేసింది. ఘటన జరిగిన వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ హత్య వెనుక కొద్ది నెలల క్రితం జరిగిన వ్యక్తిగత విభేదాలే కారణమై ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే, దాడి చేసిన ఇద్దరు వ్యక్తుల వివరాలు ఇంకా తెలియరాలేదు. సీసీ కెమెరా ఫుటేజీతో పాటు ఇతర సాంకేతిక ఆధారాల ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేసినట్లు సమాచారం. నడిరోడ్డుపై యువకుడి హత్య జరగడంతో బైపాస్ రోడ్డులో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పండుగ వేళ చోటు చేసుకున్న ఈ హత్య ఘటన జగిత్యాలలో భద్రతా పరిస్థితులపై ప్రశ్నలు లేపుతోంది. నిందితులను త్వరితగతిన గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు పోలీసులను డిమాండ్ చేస్తున్నారు.

## షబ్బీర్ అలీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

కామారెడ్డి, ఫిబ్రవరి 15, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహదారు మహమ్మద్ షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా ఆదివారం షెడ్యూల్ నివాసంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రావణ్ కుమార్, అంకన్నగారి నాగరాజ్ గౌడ్ , తిరుపతి రెడ్డి లు హైదరాబాద్ తన స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మహాశివరాత్రి పర్వదినం ను పురస్కరించుకుని పలు శివాలయాలలో పూజలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 15 తెలంగాణ పత్రిక



మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గం లోని ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లోని సహస్ర రామలింగేశ్వర స్వామి దేవాలయం మీర్పేట్ హెచ్ బి కాలనీ లోని కైలాషగిరి మల్లికార్జున స్వామి దేవాలయం లో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలో పాల్గొన్న మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ఈఓ శ్రీనివాస్ అంజిరెడ్డి సీతారాం రెడ్డి విటల్ నాయక్ పెద్ది నాగరాజ్ పాకాల రాజు అల్లురయ్య పెద్ది శ్రీనివాస్ అజీజ్ భూపాల్ రెడ్డి నరసింహ శ్రీకాంత్ రెడ్డి సింగిరెడ్డి వెంకట్ రెడ్డి లింగం వెంకట్రావు అనిల్ ఉష భవాని సునీత రాణి మీర్పేట్ హెచ్ బి కాలనీ అధ్యక్షులు పోలేపకా అంజయ్య శ్రీనివాస్ ముదిరాజ్ మల్లికార్జున్ ఉదయ్ కిరణ్ సమ్మయ్య అనిల్ గుప్తా సురేష్ గౌడ్ జెమిని రాజేష్ నవీన్ నిక్కి గౌడ్ రమేష్ సురేష్ సునీత రాజేశ్వరి ప్రణీత్ రెడ్డి ఉపేందర్ రెడ్డి యాదయ్య ప్రభాకర్ శివ గుప్తా దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రామగుండం కార్పొరేటర్లతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

– హైదరాబాద్‌లో సీఎం నివాసంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వక భేటీ
– ప్రజల నమ్మకమే కాంగ్రెస్ విజయానికి కారణం
– రామగుండం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 15 ( తెలంగాణ పత్రిక )

ఇటీవల జరిగిన స్థానిక రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ తరపున ఘన విజయం సాధించిన 50 మంది కార్పొరేటర్లతో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హైదరాబాదులో ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గ ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సాధించిన విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, గెలుపొందిన ప్రతి ఒక్క కార్పొరేటర్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల విశ్వాసంతో, ప్రజల ఆశీర్వాదంతో వచ్చిన ఈ విజయం కాంగ్రెస్ పార్టీ పాలనపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని సీఎం పేర్కొన్నారు. అలాగే, రాబోయే రోజుల్లో రామగుండం కార్పొరేషన్ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీటి సమస్యలు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కార్పొరేటర్లకు సీఎం సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వేగంగా పరిష్కరించే విధంగా పని చేయాలని కోరారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,

రామగుండం ప్రజలు కాంగ్రెస్ పార్టీపై అపారమైన నమ్మకం ఉంచి విజయాన్ని అందించిన ప్రాంత ప్రజలందరికీ ధన్యవాదాలు చెబుతూ, ఇది పార్టీకి మాత్రమే కాదు, ప్రజాసేవకు కూడా గొప్ప అవకాశం అని తెలిపారు. సీఎం మార్గదర్శకత్వంలో రామగుండం నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరం కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గెలుపొందిన కార్పొరేటర్లు, ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఏడుపాయాలలో మహా శివరాత్రి పూజలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు

ఏడుపాయల/పాపన్నపేట/మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 15 ఫిబ్రవరి



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయాలలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు వనదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ అర్చకులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. ఈ మహా జాతరకు అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేయాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్, త్రాగునీరు, విద్యుత్, పరిశుభ్రత కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలన్నారు. భక్తులందరూ మూడు రోజులు పాటు జరిగే జాతరలో ప్రశాంతంగా దర్శనాలు, ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు. అనంతరం ఉచిత మహిళా బస్సు ను కలెక్టర్ ప్రారంభించారు. అదనపు కలెక్టర్ నగేష్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ , చంద్రశేఖర్ ,ఆలయ కార్యనిర్వహణాధికారి వీరేశం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్ఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆర్చ్‌ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 15 తెలంగాణ పత్రిక



చల్లపల్లి డివిజన్ పరిధిలోని ఎం ఆర్ ఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన అచ్చులు ఉప్పల్ ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కాలనీలోని దేవాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేవాలయాలు ఆధ్యాత్మిక శాంతితో పాటు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని ప్రాంత అభివృద్ధికి తనవంతు కృషి కొనసాగుతుందని తెలిపారు మహాశివరాత్రి శుభసందర్భంగా కాలనీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాంతిసమృద్ధి చేకూరాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ సభ్యురాలు రంగు బాల లక్ష్మి బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు సీతారాం రెడ్డి కాలనీ వాసులు కృష్ణారెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్లోనే ఉన్నాం కామారెడ్డిలో కౌన్సిలర్ల ప్రకటన

కామారెడ్డి, ఫిబ్రవరి 15, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణ బీఆర్ఎస్ కౌన్సిలర్లు తాము బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం మధ్యాహ్నం ప్రకటన విడుదల చేశారు. తాము బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామనిఇతర పార్టీల ప్రలోభాలకు లొంగలేదని కామారెడ్డి పట్టణ బీఆర్ఎస్ కౌన్సిలర్లు పేర్కొన్నారు. ఈ మేరకు వారు ఆదివారం మధ్యాహ్నం ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్లో క్యాంప్లో ఉన్న నలుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ , బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబొద్దీన్ సమక్షంలో వీడియో విడుదల చేశారు. తాము కాంగ్రెస్లో చేరామని పేర్కొంటూ వస్తున్న వార్తలను ఖండించారు. బీఆర్ఎస్కు చెందిన గెరిగంటి లక్ష్మీనారాయణ, గెరిగంటి స్వప్న, పిట్ల వేణుగోపాల్, హఫీజ్ భేగ్లు తాము బీఆర్ఎస్లోనే ఉన్నామని తెలిపారు. తమ పార్టీ అధిష్టానం గీసిన గీత దాటే ప్రసక్తే లేదన్నారు. తాము ఎలాంటి ప్రలోభాలకు లొంగలేదని తెలిపారు. సోమవారం పార్టీ అధిష్టానం నిర్ణయం ప్రకారమే నడుచుకుంటామని స్పష్టం చేశారు. గిట్టని వాళ్లు చేస్తున్న ప్రచారాలను కామారెడ్డి ప్రజలు నమ్మవద్దని కోరారు. కాగా పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్కు మద్దతు ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. దీంతో ఆ పార్టీ నాయకులు వీడియో విడుదల చేశారు.

# మైరా మురిపెంలో పరమశివుని చెంత మంత్రి పొంగులేటి దంపతులు





**– ముక్కంటి సన్నిధిలో ఆధ్యాత్మిక పర్యటన**

**– తీర్థాల, కూసుమంచి, బెండాలపాడు క్షేత్రాల్లో కుటుంబ సమేతంగా పూజలు**

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

వేద ఆశీర్వచనాల మధ్య మంత్రి దంపతులకు ఆలయాల్లో ఘన స్వాగతంఖమ్మం కల్చరల్ : మహాశివరాత్రి పర్వదినం వేళ ముక్కంటి చెంత భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు తమ ముద్దుల మనుమరాలు మైరాతో కలిసి ఆదివారం ఉమ్మడి జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రాలను సందర్శించారు. పసిప్రాయంలోనే భక్తిభావంతో స్వామివారిని దర్శించుకుంటున్న మైరా మురిపెంలో మంత్రి కుటుంబ సభ్యులు ఆధ్యాత్మికంలో మునిగితేలారు. లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ సాగిన ఈ పర్యటనలో మంత్రి దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించారు. తీర్థాల, కూసుమంచిలో ఆధ్యాత్మిక వెలుగులు మంత్రి కుటుంబం తొలుత పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం తీర్థాల శ్రీ సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకుంది. త్రివేణి సంగమ క్షేత్రంలో వెలసిన స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మనుమరాలు మైరాతో కలిసి మంత్రి దంపతులు పూజల్లో పాల్గొన్న దృశ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం చారిత్రక ప్రసిద్ధి గాంచిన కూసుమంచి శ్రీ గణపేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు. కాకతీయుల శిల్పకళా వైభవానికి నిలువుటద్దంగా నిలిచే ఈ క్షేత్రంలో స్వామివారిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. బెండాలపాడు వీరభద్రుడికి నీరాజనం పర్యటనలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండాలపాడులోని పల్లెర్లబావి శ్రీ వీరభద్రస్వామి వారిని మంత్రి దంపతులు సందర్శించారు. ఆలయ ప్రాంగణంలో మంత్రి దంపతులతో పాటు చిన్నారి మైరాకు అర్చకులు ఆత్మీయ స్వాగతం పలికారు. వీరభద్రుడి సన్నిధిలో భక్తిప్రపత్తులతో నిర్వహించిన విశేష పూజల్లో పాల్గొన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి..దర్శనానంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. "మహాశివరాత్రి పర్వదినాన రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో విరాజిల్లాలని, తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ పరమశివుడిని వేడుకున్నాను" అని తెలిపారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కైలాసగిరి బంజారా భవన్ లో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి

**– శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 15 తెలంగాణ పత్రిక

మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ కైలాసగిరి బంజారా భవన్ లో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి సందర్భంగా ఉత్సవాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడేనని అన్నారు. గిరిజనులకు దశ–దిశను చూపి, హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలియ జేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్రకారులు చెబుతారని తెలిపారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారని, దీంతో శ్రీ సంత్ సేవాలాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధికి, సంస్కృతి, సాంప్రదాయాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేశారని సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు అధికారికంగా తెలంగాణ రాష్ట్రంలో తప్ప దేశంలో ఇంకెక్కడా జరపడం లేదంటే ఇది మన రాష్ట్ర గొప్పతనమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24కోట్ల రూపాయలతో అత్యంత ప్రతిష్టాత్మకంగా గిరిజనుల ఆత్మగౌరవం ప్రతిబింబించేలా సేవాలాల్ బంజారా భవనాన్ని సీఎం కేసీఆర్ నిర్మించారాని గుర్తు చేశారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి తండాలను అభివృద్ధి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు రాందాస్ నాయక్, శ్రీనివాస్ నాయక్ లింగ నాయక్, రాంజీ, హేమ, విద్య, కమలాకర్, రామచందర్, లచ్చిరాం, చందర్, పాండు తుక్క మరియు స్థానిక నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, గుమ్మడి జంపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, హరినాథ్ రెడ్డి, శేఖర్ గౌడ్, యాకుబ్, పూస రమేష్, చారి, రామక్రిష్ణ, సామ్ సన్, భూలక్ష్మీ మరియు బంజారా యువతీ యువకులు పాల్గొన్నారు.

# జాతర ఏర్పాట్లు ఎలా ఉన్నాయి

**– భక్తులతో ముచ్చటించి, సౌకర్యాల పై స్పందన తెలుసుకున్న ఇంచార్జి కలెక్టర్**



వేములవాడ, ఫిబ్రవరి,15, తెలంగాణ పత్రిక.

మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తుల మధ్యకు వెళ్లిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, యంత్రాంగం చేసిన ఏర్పాట్లపై భక్తుల స్పందనను నేరుగా తెలుసుకున్నారు. దర్శనానికి వచ్చిన భక్తులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ, ప్రభుత్వ యంత్రాంగం కల్పించిన సౌకర్యాలు భక్తులకు ఎంతవరకు ఉపయుక్తంగా ఉన్నాయో ఆరా తీశారు. పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, క్యూ లైన్లలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భక్తుల సౌకర్యార్థం చేపట్టిన ఇతర చర్యలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సంబంధిత అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా దర్శన క్యూ లైన్ వైపు వెళ్తున్న మహిళలతో కాసేపు ఆత్మీయంగా సంభాషించారు. జాతర ఏర్పాట్లు ఎలా ఉన్నాయి? ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా?" అంటూ ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భక్తులు స్పందిస్తూ, యంత్రాంగం చేసిన ఏర్పాట్లు బాగున్నాయని, సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఎంబీఏ సబ్జె బజారున ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 15 తెలంగాణ పత్రిక

జే జే కాలనీ, సైనికపురి పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంబీఏ సబ్జీ బజార్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బజార్ నిర్వాహకులు కార్తీక్ వారి కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్థానికంగా నాణ్యమైన కూరగాయలను అందుబాటు ధరల్లో ప్రజలకు అందిం చడమే లక్ష్యంగా ఈ సబ్జీ బజార్ ప్రారంభం కావడం అభినందనీయమని పేర్కొన్నారు ఇలాంటి వ్యాపార కార్యక్రమాలు స్థానిక ఉపాధి అవకాశాలను పెంచి ప్రాంత అభివృద్ధికి తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ ప్రెసిడెంట్ నవీన్ గౌడ్ చర్లపల్లి డివిజన్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు కుమార స్వామి రహీం శివ పబ్బాల శ్రీను, కిట్టు స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శ్రీ రామభద్ర ఆలయం



పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 15 ( తెలంగాణ పత్రిక )

ఓదెల మండలంలోని గుంపుల మానేరు నది ఒడ్డున ఉన్న శ్రీ రామభద్ర ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకుని భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. మానేరు నదిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఆలయ సమీపంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోత్కపల్లి ఎస్సై రమేష్ వారి సిబ్బంది పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఓల్డ్ రామంతాపూర్‌లోని శివాలయాలలో స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 15 తెలంగాణ పత్రిక

మహా శివరాత్రి పర్వదినం ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ ఆధ్యాత్మిక శక్తిని, శాంతిని ప్రసాదించాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామాంత పూర్ మల్లికార్జున స్వామి ఆలయ ఛైర్మన్ శాగ శ్రీధర్ ధర్మకర్తలు చిట్టికల కృష్ణా ముదిగొండ అరుణ్ సాయి సీమకండ్ల జంగయ్య, శిరీష్ గౌడ్, కాసరేల్ల శేఖర్ రెడ్డి, మంగ శోభ, రామంతపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, గరిక సుధాకర్, పూస సతీన్న, శామ్యూల్, జలీల్ పాషా, బాబురావు, సందీప్, భాస్కర్, శ్రవణ్, రాజు, సురేందర్, స్వామి, జి స్వామి, బుల్లెట్ అశోక్, మల్లేష్ యాదవ్, నరేష్ రెడ్డి, రాంరాజ్, అశోక్, నాగరాజు, సంతూ, లడ్డు, నర్సింహా, వినయ్ గౌడ్, యాదగిరి, సతీష్ గౌడ్, నాగమల్లయ్య, శంకర్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెదక్ పురపాలక పీఠమేవరిని వరించెనో ?

**– పీఠము దక్కలంటే మెజిక్ ఫిగర్ 17**

**– కీలకం కానున్నా ఎమ్మెల్సీ ఎమ్మెల్యే ఎంపీల ఎక్సోఫిషియో ఓట్లు**

**– బిజెపి కౌన్సిలర్ల మద్దతు ఎవరైతే తీసుకుంటారో వారే విజేతలయ్యే అవకాశము**

**– మెదక్ మునిసిపాలిటీ మొత్తం వార్డులు 32**

**– కాంగ్రెస్ 14 బిఎస్పి 1 మొత్తం 15**

**– బిఆర్ఎస్ 15 బిజెపి 2**




మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 14 ఫిబ్రవరి

అధ్యంతం ఉత్కంఠంగా సాగిన మెదక్ పురపోరు శుక్రవారం ఎన్నికల లెక్కింపు తో ముగిసింది కానీ బిసి మహిళా రిజర్వేషన్ గా ఉన్న మెదక్ మునిసిపాలిటీ మొత్తం వార్డులు 32 కాంగ్రెస్ 14 బిఎస్పి 1 మొత్తం 15 బిఆర్ఎస్ 15 బిజెపి 2 అయితే పీఠము దక్కలంటే మెజిక్ ఫిగర్ 17 వార్డ్ సభ్యులు చేయి ఎత్తే పద్ధతినా మున్సిపల్ చైర్‌పర్సన్ ను ఎన్నుకోవాల్సి ఉంటుంది. కాంగ్రెస్ 1 వార్డ్ ఏకగ్రీవం 1 బిఎస్పి సభ్యులతో కలిసి 15 కౌన్సిలర్ లు ఉండగా బిఆర్ఎస్ కు 15 వార్డ్ లు కౌన్సిలర్ లు ఉండగా బిజెపి 2 వార్డ్ లు కౌన్సిలర్లు ఉన్నారు. ఈరోజు శనివారం ఉదయము ఎన్నికైనా అన్ని పార్టీల అభ్యర్థులు తమ గెలుపు పత్రాల ను మున్సిపాలిటీ కి వచ్చి అ వెంటే వారి వారి పార్టీ ల వారి తరవున ఏర్పాటు చేసిన క్యాంపులకు తరలి వెళ్ళారు.

## శ్రీ భవాని మహాలింగేశ్వర స్వామి ఆలయంను దర్శించుకున్న డీసీపీ బి రామ్ రెడ్డి



పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 15 ( తెలంగాణ పత్రిక )

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని శ్రీ భవాని మహాలింగేశ్వర స్వామి ని పెద్దపల్లి డీసీపీ బిరామ్ రెడ్డి ఆదివారం మహా శివరాత్రి సందర్భంగా కుటుంబ సమేతంగా వచ్చి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ వారికి ఆశీర్వాదాలు అందజేశారు.ఆలయంలో స్వామి వారికి అభిషేకం చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందచేశారు.డీసీపీ ముందుగా భక్తులకు భద్రతా ఏర్పాట్లు ఎలా ఉన్నయని పరిశీలించారు. ఈ సందర్బంగా డీసీపీ మాట్లాడుతూ.ఈ సకల చరాచర జగత్తుకు లయకారకుడైన ఆ పరమేశ్వరుడు భక్తుల పాలిట పెన్నిధి. భోళా శంకరుడెఐన శివుడు లింగోద్భవం చెందిన పవిత్ర దినమే మహా శివరాత్రి. మనసా, వాచా ఆ పరమేశ్వరుడిని స్మరిస్తూ రాత్రంతా జాగరణలో దైవ సన్నిధిని అనుభూతి చెందడమే మహాశివరాత్రి పరమార్థం. మహాశివుడుకి భక్తులపై ఎంతో ప్రేమ. భక్తులకు శివుడంటే ఒక భరోసా, బలమైన నమ్మకం. అందుకే 'హరహర మహాదేవ' అని స్తుతిస్తూ శివరాత్రిని జరుపుకొంటారు. మహా శివరాత్రి పర్వదినం మనసుకు ఆధ్యాత్మిక శాంతిని, సమాజానికి ఐక్యతను అందించే పవిత్ర సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ జి. సుబ్బారెడ్డి, ఎస్సై రమేష్.ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా రగ్బీ సౌత్ జోన్ పోటీలకు మెదక్ జిల్లా నుండి 8 మంది క్రీడాకారిణిలు ఎంపిక




మెదక్ జిల్లా చేగుంట మండల్ 15 ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)

ఈరోజు సికింద్రాబాద్లోని జింఖాన గ్రౌండ్ లో జరిగిన ఖేలో ఇండియా రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలలో మెదక్ జిల్లా క్రీడాకారిణిలు మంచి ప్రతిభ చూపి 8 మంది క్రీడాకారిణిలు సౌత్ జోన్ పోటీలకు ఎంపికయ్యారని మెదక్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కరణం గణేష్ రవికుమార్,మల్లీశ్వరి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారిణిలు సబ్ జూనియర్ విభాగంలో మూడవత్ కల్పన,తేజవత్ఇందిరా,అజ్మీరాప్రణవి,పనుగోత్ శ్రీలక్ష్మి, జూనియర్ విభాగంలో సగ్గిడి నవ్యశ్రీ,, సీనియర్ విభాగంలో బల్పటి అనిత, తారవత్ నిఖిత ఎంపికయ్యారని,ఎంపికైన వీరందరూ ఈ నెల 21,22 తేదీలలో తమిళనాడు రాష్ట్రం చెన్నైలోనీ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే సౌత్ జోన్ పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా టీం కోచ్ లు గా మహేష్,రంగీలా, కావేరి వ్యవహరించారని వారు తెలిపారు,వీరి ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## అనంతసాగర్ తన సొంత నిధులతో అభివృద్ధి



మెదక్ జిల్లా చేగుంట మండల్ 15 ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)

చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో మునుపెన్నాడు లేని జరగని అభివృద్ధిని గ్రామానికి సర్పంచ్ శ్రీధర్ చేపిస్తున్నారు ఇచ్చిన మాటకు కట్టుబడి తన సొంత నిధులతో 4వ వర్డ్ లో నీటి సమస్య ఉన్నందున వారి మాట మేరకు బోరు మోటారు వేయించారు మరియు 9వ వర్డ్ లో మొరిలా సమస్య ఉన్నందున కాలనీ వాసులు వర్ష కాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు ఆ వర్డ్ లో అండర్ డ్రైనేజీ కి భూమి పూజ చేయడం జరిగింది త్వరలోనే అన్ని సమస్యలకు స్వస్తి పలుకుతానని సర్పంచ్ చెప్పారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఉపసర్పంచ్ వర్డ్ మెంబర్లు మాజీ ఉపసర్పంచ్ వర్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు పాల్గొని వారిని షాల్వతో సత్కరించారు.

# కారు దిగి చేయి అందుకున్న నలుగురు బిఆర్ఎస్ కార్పొరేటర్లు

- పట్టు కోల్పోతున్న బిఆర్ఎస్.. పట్టు బిగుస్తున్న బీజేపీ...
- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ కార్పొరేటర్లు చేరిక

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15,(తెలంగాణ పత్రిక )



మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ తరపున పోటీ చేసిన 23 వ డివిజన్ కు చెందిన కర్రు శంకర్, 45 వ డివిజన్ దోమల సునీత,47 వ డివిజన్ వెంకట సాయి కృష్ణ, 28 వ డివిజన్ అమృత రాజ్ కుమార్ తోపాటు ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ నుంచి ఒకరు మొత్తం ఐదుగురు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. దింతో కాంగ్రెస్ సంఖ్య 49 కి చేరుకుంది. మరో ఇద్దరు బిఆర్ఎస్ కార్పొరేటర్ లు చెరేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. నియోజకవర్గం లో బిఆర్ఎస్ పట్టు నిలుపుకోవాల్సింది పోయి పట్టు జరుతుందనే విమర్శలు వినవస్తున్నాయి.కార్పొరేషన్ ఎన్నికల్లో అభ్యర్థులకు మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ఆర్థికంగా ఏమాత్రం తోడు నిలవలేదని పలువురు అభ్యర్థులు పేర్కొన్నారు. బిఆర్ఎస్ కు పంచాయితీ ఎన్నికల నుంచి కార్పొరేషన్ ఎన్నికల వరకు పెద్దగా కలిసివచ్చినట్లు లేదనే చెప్పాలి.ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నియోజకవర్గం లో చేస్తున్న అభివృద్ధి సంక్షేమం వైపే ప్రజలు మొగ్గుచూపారు.

ఇక నియోజకవర్గం లో కాంగ్రెస్, బీజేపీ మద్యే పోటీ...

మంచిర్యాల నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ బలపడుతుందని, కార్పొరేషన్ ఎన్నికల్లో సైతం పలు డివిజన్ లలో ఓట్ల శాతం పెరిగిందనే చెప్పవచ్చు. 60 డివిజన్ లలో పోటీ చేసిన బీజేపీ కనీసం 10 స్థానాలు కైవసం చేసుకుంటుందని పలువురు అంచనా వేశారు. కాని 5 డివిజన్ ల తో సరిపెట్టుకుంది. కొన్ని చోట్ల వంద నుంచి రెండు వందల ఓట్ల తో రెండవ స్థానంలో నిలిచింది.పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ తన సత్త చాటిందనే చెప్పాలి. బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, అయన కుమారుడు విజిత్ కుమార్ ఈ ఎన్నికల్లో అంతగా దృష్టి సరించలేదనే ఆరోపణలు వినవస్తున్నాయి. గెలిచిన 8 మంది కార్పొరేటర్ లలో 4గురు వెళ్లడంతో మిగిలింది 4 గురె, ఇందులో నుంచి మరో ఇద్దరువెళ్ళడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. బిఆర్ఎస్ కార్పొరేటర్లను కాపాడుకోవాల్సిన మాజీ ఎమ్మెల్యే చెజార్చుకున్నారనే విమర్శలు వెళువేత్తుతున్నాయి. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తను అనారోగ్యం తో ఉన్నప్పటికీ కార్పొరేషన్ ఎన్నికల్లో అభ్యర్థులకు అండగా నిలుస్తూ, కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. మొదటి నుంచి 40 డివిజన్ ల పైనే గెలుపొందుతామని చెప్పిన ఎమ్మెల్యే అనుకున్నట్లు సాధించారు. ఏది ఏమైన నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ తన పట్టు నిలుపుకుంది.

## ఇనాయా చారిటబుల్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ పేదలకు సహాయ కార్యక్రమం

మేడ్చెల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 15 తెలంగాణ పత్రిక




ఇనాయా చారిటబుల్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాబోయే పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పేద ప్రజలకు ఉపకారంగా 500 కుటుంబాలకు గ్రోసరీ నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై పేద కుటుంబాలకు స్వయంగా గ్రోసరీ కిట్లను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందిస్తాయని పేదల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా ముందుకు రావాలని సూచించారు ఈ కార్యక్రమాన్ని ఇనాయా చారిటబుల్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ నిర్వాహకులు ఎం.కె. బద్రుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్ సయ్యద్ అఫ్సర్, మజీద్ సాహెబ్, అలీ సాహెబ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు పేదల ముఖాల్లో చిరునవ్వులు నింపిన ఈ సేవా కార్యక్రమానికి స్థానికులు లబ్ధిదారులు ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహాశివరాత్రికి నిరంతర విద్యుత్ సరఫరా

- సూపరింటెండింగ్ ఇంజనీర్

కామారెడ్డి, ఫిబ్రవరి 15, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




టీజీ ఎన్ డి సి ఎల్పీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి సర్కిల్ పరిధిలోని అన్ని శివాలయాలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించా మని సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఆర్. రవీందర్ తెలిపారు. విద్యుత్ పరంగా సర్కిల్ పరిధిలోని ఆలయాలకు ముమ్మర ఏర్పాట్లు చేసి ఎక్కడా అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. ఆలయాలు మీరుమిట్లు గొలిపేలా విద్యుత్ వెలుగులతో ప్రకాశిస్తున్నాయని తెలిపారు. ముందస్తుగా లోడ్ అంచనాకు అనుగుణంగా ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడం, విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగలకుండా కత్తిరించడం, లైన్ల మధ్య తగలకుండా స్పేసర్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టామని వివరించారు. అదనంగా, 24 గంటలు పర్యవేక్షణ ఉండేలా ప్రత్యేక సిబ్బందిని నియమించామని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో అన్ని శివాలయాలను నేరుగా పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు సిబ్బందికి సూచనలు అందిస్తున్నారని చెప్పారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కృషి మరియు నిబద్ధతతో మహాశివరాత్రి పర్వదినం విజయవంతంగా నిర్వహించగలిగామని సూపరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు.

# ఘనంగా ఆదిత్య స్కూల్ రెండవ వార్షికోత్సవ వేడుకలు

- స్కూల్ కరస్పాండెంట్ కొండపల్లి హైందవి

కోదాడ : ఫిబ్రవరి 15(తెలంగాణ పత్రిక)



ఆదిత్య స్కూల్ రెండవ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం కోదాడ పట్టణం లోని స్కూల్ నందు ఏర్పాటు చేసినటువంటి వేడుకలకు ముఖ్య అతిథులుగా డాక్టర్. జబీనా, ఓరుగంటి శ్రీనివాస్ రావులు పాల్గొని మహా శివరాత్రి సందర్భం గా దీపారాధన చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ స్కూల్ యజమాన్యం ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల ఆటపాటల కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు చేసినటువంటి ఆటపాట అందరినీ అలరించాయన్నారు. అలాగే పిల్లలలో నైపుణ్య అవగాహన మరియు ఆటలు, పాటల వలన విద్యార్థుల మానసిక ఉల్లాసానికి దోహద పడుతుందని అలాగే విద్యార్థులలో ఆరోగ్యకరమైన వాతావరణం కలిగి ఉంటారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో పిల్లలు చదువు పట్ల బాగా ఆసక్తి చూపిస్తూ ఉండాలి అదేవిధంగా ఈ స్కూల్లో ఏఐకి అనుగుణంగా పాఠాలు బోధించడం పిల్లల భవిష్యత్కి ఎంత అవసరమని అని ఆదిత్య స్కూల్ యాజమాన్యాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అరుణ, ఉపాధ్యాయులు గూడూరు అంజనీ సనా, యాస్మిన్,అంజూం తదితరులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాలు దాటుతున్న కోదాడ వారాహి డ్యాన్స్ అకాడమీ.

కోదాడ : ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక)



కోదాడ పట్టణానికి చెందిన వారాహి డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు మహా శివరాత్రి సందర్భంగా విజయవాడ కనకదుర్గ దేవస్థానంలో నాట్య ప్రదర్శన భక్తులను ఆక్కట్టుకుంది. దేశంలో ఎక్కడ అయిన దేవస్థానాలలో ఉత్సవాలు జరిగిన కోదాడకు చెందిన వారాహి డ్యాన్స్ అకాడమీ వారికి ఆహ్వానం అందించడం విశేషంగా మారింది. ఈ సందర్భంగా వారాహి డ్యాన్స్ అకాడమీ మాస్టర్ మేకల వెంకటేష్ మాట్లాడుతూ. ఇప్పటికీ 5 రాష్ట్రాలలో నృత్య ప్రదర్శన అందించామని ఎంతో మంది ప్రముఖుల చేతుల మీదగా అవార్డులు మరియు సర్టిఫికెట్స్ కూడా తీసుకున్నామని అలాగే లింకా ఆఫ్ బుక్లో కూడా పేరు నమోదు చేసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రణవి, హవీష్ణ, శ్రీ ధన్య, ఆరాధ్య, హర్షిని ప్రియ, వర్షిని, భూమిక, సంస్కృతి, శశి ప్రియ, సహస్ర దివ్య, పర్ణిక, హారిక, తనిష్క, సాత్విక్, నాగ సహస్ర కృష్ణ, లేక్షన తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ 287వ జయంతి వేడుకలు





- ఆ మహనీయుడి అడుగుజాడల్లో పయనించాలి
- సేవాలాల్ 287వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన:...మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 15:(తెలంగాణ పత్రిక):-

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ అని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు కొనియాడారు. ఆ మహనీయుడి అడుగుజాడల్లో పయనించాలని పిలుపునిచ్చారు. యావత్ భారతదేశం గర్వించ దగ్గ ఆధ్యాత్మికవేత్త సేవాలాల్ మహారాజ్ అంటూ అభివర్ణించారు. సంత్ సేవాలాల్ 287వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గంలోని బంజారాలకు /లంబాడాలకు భాస్కర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలో రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సంత్ సేవాలాల్ జయంతి ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కారు గిరిజనుల ఆరాధ్యదైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికారం గా నిర్వహించిందని గుర్తు చేశారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేసిందన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించి గిరిజనులకు రాజ్యాధికారంలో కీలక భాగ స్వామ్యం చేసిన ఘనత కేసీఆర్ దేనని భాస్కర్ రావు తెలిపారు. హైదరాబాద్‌లో బంజారాహిల్స్‌గా పిలుచుకుంటున్న ప్రాంతంలో మూడు శతాబ్దాల క్రితమే సేవాలాల్ మహారాజ్ నడయాడారని, అదే బంజారా హిల్స్ నేలమీద వారి పేరుతో నిర్మించిన భవన్‌లో బీఆర్ఎస్ సర్కార్ అధికారికంగా నిర్వహించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవిస్తే అణగారిన వర్గాల అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి తగిన గుర్తింపు దక్కుతుందనడానికి వారి జయంతి ఉత్సవాల నిర్వహణ మరో ఉదాహరణగా నిలిచిందని పేర్కొన్నారు. అడవి బిడ్డల ప్రత్యేకమైన ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం, సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడటానికి సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి గొప్పదని వెల్లడించారు. తన ప్రజలను బయటి సమాజం నుంచి అనుక్షణం రక్షించుకొనే దిశగా సంత్ సేవాలాల్ జీవితాంతం పోరాటం సాగించారని పేర్కొన్నారు. ఆ దిశగా వారు కల్పించిన చైతన్యం, వారు చేపట్టిన కార్యాచరణ దేశ వ్యాప్తంగా ఉన్న లంబాడా/ బంజారాలకు రక్షణ కవచంగా నిలిచిందని వివరించారు. బంజారాలకు స్ఫూర్తి ప్రదాతగా నాటి కాలంలో వారు చేసిన కృషి, విశ్వవ్యాప్తంగా ఉన్న బంజారాలకు వారిని ఆధ్యాత్మిక గురువుగా, తమ ఆరాధ్య దైవంలా కొలిచేలా చేసిందని గుర్తు చేశారు. గిరిజన బిడ్డల ఆత్మగౌరవం పరిఢవిల్లేలా వారి ప్రతిభను చాటేందుకు, ఉద్యోగ, ఉపాధి, విద్య, క్రీడలు తదితర రంగాల్లో బీఆర్ఎస్ సర్కారు అనేక కార్యక్రమాలను నిర్వహించిందని చెప్పారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున, అత్యంత ఖరీదైన ప్రాంతంలో సంత్ సేవాలాల్ మహారాజ్ పేరుతోనే బంజారా భవన్‌ను వారి ఆత్మగౌరవం ఉట్టిపడేలా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిందని తెలిపారు. ఇందులో సంత్ సేవాలాల్ విగ్రహ ప్రతిష్ఠాపన చేసిందన్నారు. గిరిజనులంతా ఐకమత్యంతో మెలిగి పార్టీలకు అతీతంగా కృషి, పట్టుదలతో పరస్పర సమన్వయంతో పనిచేసి మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో భాగ స్వామ్యం కావాలని నల్లమోతు భాస్కర్ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, నల్లమోతు సిద్దార్థ, అంగోతు హాతీరాం నాయక్, సుధాకర్ నాయక్, కుర్ర శ్రీను నాయక్, మాలోతు రవీందర్ నాయక్, లలిత, శంకర్ నాయక్, శ్రీను నాయక్, వీర నాయక్, చంటి, రవి నాయక్, దస్రు నాయక్, బంజారా సంఘాల నేతలు, నాయకులు, పాల్గొన్నారు.

# గుండం శివాలయంలో ప్రశాంతంగా భక్తులకు శివయ్య దర్శనం

- శివనామ స్మరణతో మార్మోగిన గుండం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 15. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గుండం శివాలయంలో, మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు పోటెత్తారు. ఉదయం నుండే శివనామ స్మరణతో భక్తులు శివయ్యకు అభిషేకాలు చేసి, టెంకాయలు కొట్టి మొక్కలు చెల్లించుకున్నారు. పండిత్ బాను ప్రసాద్ శాస్త్రీ వారి దివ్య కరకరములచే ప్రత్యేక పూజలు అభిషేకాలతో, ధూప దీప నైవేద్యాలతో, వేద మంత్రోచ్చారణతో పూజలు నిర్వహించారు. తథానంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గంట గంటకు భక్తులు పెరుగుతుండడంతో కొత్తగూడ స్థానిక ఎస్సై ఇమ్మడి రాజ్ కుమార్ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. మంచినీటి సౌకర్యం ప్రత్యేక హెల్త్ సెంటర్ లు, సీసీటీవీ ప్రత్యేక కెమెరాలు ఏర్పాటు చేశారు. మహా శివరాత్రి సందర్భంగా రాత్రి సమయంలో స్వామివారికి కళ్యాణ ఘట్టం నిర్వహిస్తారు. భక్తులు చుట్టూ నలుమూలల నుండి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ములుగు, మహబూబాబాద్, తెలంగాణ రాష్ట్రం పలు జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. ఈ విషయాన్ని పరిగణలోనికి తీసుకొని విద్యుత్ అంతరాయం కలగకుండా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వహణ కమిటీ బిట్ల శ్రీనివాస్,కమిటీ సభ్యులతో చర్చిస్తున్న సబ్‌ఇన్ స్పెక్టర్ ఇమ్మడి రాజ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు.

# వీణవంక శివాలయంలో భక్తులను అలరించిన సిరి -సాయిల కూచిపూడి నృత్య ప్రదర్శన

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 15 ( తెలంగాణ పత్రిక).



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వీణవంక శివాలయంలో నిర్వహించిన సార్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆహ్లాదపరిచాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సిరి - సాయి ల కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు హైదరాబాద్ నుండి మాతృభూమి మీద మమకారంతో విచ్చేసిన చిన్నారులు వోరేం సిరి సాన్విత మరియు సాయి సుధీక్ష లు తమ అద్భుతమైన నృత్యాభినయంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. సంప్రదాయ వస్త్రధారణలో, లయబద్ధమైన అడుగుల తో, భావప్రకటనతో శివతాండవాన్ని ఆవిష్కరించి సభికుల ప్రశంసలు అందుకున్నారు.ఈ కార్యక్రమాన్ని వీక్షించిన భక్తులు మరియు గ్రామ పెద్దలు చిన్నారులను అభినందించారు.ఈ ప్రతిభావంతులైన చిన్నారులు గద్వాల జిల్లా కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న వీణవంకకు చెందిన వోరేం విజయ్ కుమార్ కుమార్తెలుకావడం విశేషం.చిన్న వయసులోనే కళా బాల, శివ నంది, నటరాజ్ పురస్కారాలు అందుకుని ప్రతిభ చాటారు. నాట్య మువ్వ, నంది, తెలంగాణ బెస్ట్ డాన్సర్ అవార్డులతో పాటు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తమ పేరు నమోదు చేయించుకోవడం గర్వకారణం.శివరాత్రి పర్వదినాన శివాలయంలో జరిగిన ఈ నృత్య సమర్పణ భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది.గత 3 సంవత్సరాలుగా ఇలా సొంతం ఊరిలో ప్రదర్శన ఇవ్వటం వలన అందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారుల భవిష్యత్తు లొ ఉన్నత శిఖరాలకి చేరుకోవాలని, ఖ్యతి గడించాలని గ్రామ పెద్దలు, ప్రజలు ఆశీర్వదించారు.

# మున్సిపల్ చైర్మన్ ల ఎంపికలో అన్ని పార్టీలు బీసీలకు న్యాయం చేయాలి

- మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీలకు అవకాశం కల్పించాలి

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 15:(తెలంగాణ పత్రిక):-



ఈనెల 16వ తేదీన రాష్ట్రంలో జరగనున్న 116 మున్సిపల్ చైర్మన్లు 7 కార్పొరేషన్ మేయర్ ఎన్నికలలో రాష్ట్రంలోని అన్ని పార్టీలు బీసీలకు జనాభా దామాషా ప్రకారం చైర్మన్లుగా అవకాశం కల్పించి సామాజిక న్యాయం పాటించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు.11వ తేదీన జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అధిక శాతం మున్సిపల్ కౌన్సిలర్లుగా బీసీలు ఎన్నికయ్యారని బీసీలలో వచ్చిన చైతన్యమే దీనికి నిదర్శనం అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లుగా గెలిచిన ఒకరిద్దరు అగ్రకులానికి చెందిన వారిని చైర్మన్ గా ఎన్నుకుంటే సహించేది లేదన్నారు. మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీలకు ప్రకటించి సామాజిక న్యాయం చేయాలని కోరారు. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో వెంటనే జోక్యం చేసుకొని సామాజిక న్యాయం పాటించేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరికి దక్కేను





మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి :(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ చైర్మన్ పీఠం ఎవరిని వరిస్తుందో అని పట్టణ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు శుక్రవారం వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ 31స్థానాలు గెలుచుకొని విజయ డంకా మోగించింది. అధికార పార్టీ కావడంతో మొదట నుండి కాంగ్రెస్ పీఠంపై ఆశామాహులు ఎక్కువగానే ఉన్నారు. చైర్మన్ పీఠం జనరల్ మహిళకు రిజర్వు కావడంతో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి తన భార్య కవితను 10వ వార్డును బరిలో నిలిపారు ఆర్యవైశ్య సమాధిక వర్గానికి చెందిన గుడిపాటి నవీన్ తన సతీమణి శిరీషను 41వ వార్డు నుండి బరిలో నిలిపి విజయం సాధించారు మొదటి నుంచి చైర్మన్ అభ్యర్థులుగా వీరు పేర్లు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ మొదలైన దగ్గర నుండి ఎవరికి వారే చైర్మన్ పదవిని ఆశిస్తూ అధికారులతో కలిసి పావులు కదుపుతున్నట్లు సమాచారం. కాగా చైర్మన్ అభ్యర్థి ఎవరు అవుతారని అంశం పట్టణంలో తీవ్ర చర్చకు కొనసాగుతుండగా ఈనెల 16న మొదటి కౌన్సిల్ సమావేశం ప్రమాణస్వీకారం ఉండటంతో చైర్మన్ అభ్యర్థి ఎవరని ఉత్కంఠకు తెరపడనుంది.

# సంగారెడ్డి విద్యా రంగానికి 15% నిధులు కేటాయించాలి





సంగారెడ్డి ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..

టి పి టి ఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అశోక్ కుమార్, ఆదివారం సంగారెడ్డి లోని ఉపాధ్యాయ భవన్లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, విద్యా రంగానికి ప్రభుత్వం కేవలం 7.5% నిధులు మాత్రమే కేటాయిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేయడం లేదని ఆయన ఆరోపించారు. విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపోని పనికిమాలిన హామీలు పెట్టి విద్యారంగాన్ని బస్సు పట్టిస్తున్నారని ఇలాంటి అప్పుడు విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వాల పాలన చూస్తుంటే పనికిరాకుండా పోతుందని ఇలాంటి పరిస్థితు ల్లో ఏమి జరుగుతుందో అని ఉపాధ్యాయులు కూడా భయపడి ఆలోచనలో ఉన్నారని ఆయన తెలిపారు. కనీస ప్రభుత్వ పాఠశాలల్లో కనీస అవసరాలు లేని పాఠశాలలు ఎన్నో ఉన్నాయని అలాంటప్పుడు వాటిని బాగు చేయడం ప్రభుత్వ తరం కాలేదని ఆయన విమర్శించారు. ఓట్లకు ముందు అభివృద్ధి చేస్తామని చెప్పి ఓట్ల తర్వాత ఏమి చేయలేని పరిస్థితి ఉందని ఆయన తెలిపారు.

# బొంతుపల్లి పంచాయితీ కార్యదర్శికి రాష్ట్ర సమాచార కమీషనర్ నోటీసులు జారీ..

- బొంతుపల్లి మాజీ సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి..

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 15 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం బొంతుపల్లి పి ఐ ఓ (పంచాయితీ కార్యదర్శి )కి తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ వద్ద హాజరుకావాలని ఇటీవల నోటీసు జారీ చేసింది. గ్రామానికి చెందిన చదువు జితేందర్ రెడ్డి స.హ.చట్టం 2005 సెక్షన్ 6(1) ప్రకారం గ్రామ పంచాయతీ లో ఆరు అంశాల పై 19 ఆగస్టు 2025రోజున పి ఐ ఓ కు దరఖాస్తు చేయగా,సెప్టెంబర్ 16న సంబదిత అధికారి 134 పేజీల జిరాక్సు కొరకు 268 రూపాయలు చెల్లించగలరని నోటీస్ ఇవ్వగా, 01అక్టోబర్ 2025 రోజున చాలన్ రూపంలో చెల్లించడం జరిగింది ఐనా, ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం వలన 06 నవంబర్ 2025 రోజున,రాష్ట్ర సమాచారఅధికారి కి, సమాచారం ఉండికూడా ఉదేశ్య పూర్వకంగా ఇవ్వలేదని పిర్యాదు చేయడం జరిగింది. అట్టి ఫిర్యాదు పై స్పందించిన రాష్ట్ర సమాచార కమిషన్ ముందు ఈనెల 17న హాజరు కావాలని పంచాయతీ కార్యదర్శికి నోటీస్ జారీ చేశారు.పి ఐ ఓలు పై అ ధికారుల మౌకిక ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని తగిన సమాచారం ఇవ్వడం లేదని తద్వారా పిఐఓలు రాష్ట్ర సమాచార అధికారులకు సమాధానం చెప్పు కోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయని పిర్యాదు దారైన చదువు జితేందర్ రెడ్డి అన్నారు.

## బీరంగూడ గుట్ట వద్ద సాఫీగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ



పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 15 తెలంగాణ పత్రిక

మహాశివరాత్రి, ఆదివారం కావడంతో బీరంగూడలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానానికి భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో.. సైబరాబాద్ అమీన్‌పూర్, ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ట్రాఫిక్ ఏర్పాట్లు సత్ఫలితాలనిచ్చాయని సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి వన్ రంజన్ రతన్ కుమార్ తెలిపారు. గత ఏడాది ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈసారి ముందస్తుగా పార్కింగ్ స్థలాలను పెంచడంతో పాటు వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించామన్నారు.

### డ్రోన్లతో నిఘా..సీసీ కెమెరాలతో పర్యవేక్షణ

పర్వదినం కావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. రద్దీని నియంత్రించేందుకు లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో పనిచేశారన్నారు. 50 సీసీ కెమెరాల ద్వారా క్యూలైన్ల పరిస్థితిని, డ్రోన్ల సాయంతో ట్రాఫిక్ కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఎక్కడా వాహనాలు నిలిచిపోకుండా ప్రత్యేక బలగాలను మోహరించారన్నారు.

### సజావుగా దర్శనాలు

రోటేషన్ పద్ధతిలో క్యూలైన్లను క్లియర్ చేస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ముందస్తు ప్రణాళికతో ట్రాఫిక్ సమస్య తలెత్తకపోవడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల సమన్వయంతోనే ఈ ప్రక్రియ విజయవంతమైందని పేర్కొన్నారు.

## అంతర్జాతీయ వ్యాయామ విద్య సదస్సులో పాల్గొన్న వ్యాయమ ఉపాధ్యాయురాలు



మోతె ఫిబ్రవరి 15 తెలంగాణ పత్రిక

గోవా రాష్ట్రంలోని నా వేలివ్ లో ఫిబ్రవరి 12 నుండి 14 వరకు నిర్వహించిన అంతర్జాతీయ వ్యాయామ విద్య , క్రీడా శాస్త్రీయ సదస్సు విజయవంతంగా ముగిసిందని. ఒకే దేశం , ఒకే విధానం , ఒక లక్ష్యం అనే ప్రదానాంశంతో రోసరీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ ఆర్ట్స్ వేదికగా ఈ సదస్సును నిర్వహిం చడం జరిగిందని దేశ విదేశాల నుండి వ్యాయామ విద్య, క్రీడా శాస్త్ర నిపుణులు పాల్గొని వారి అనుభవాలను పంచుకున్నారని ఆ సదస్సులో పాల్గొన్న వ్యాయమ ఉపాద్యాయురాలు యం రేణుక చెప్పారు ఈ సదస్సుకు మన మండలం లోని మామిళ్ళ గూడెం గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన వ్యాయామ ఉపాధ్యాయురాలు జడ్పిహెచ్ఎస్ పాఠశాల నుండి పాల్గొన్నారు న్యాయామ ఉపాధ్యాయురాలు రంగంలోని తాజా పరిశోధనలు నూతన బోధన విధానాలు క్రీడల అభివృద్ధి అంశాల పై జరిగిన చర్చలు ఆమె చురుగ్గా పాల్గొన్నారని ఈ సందర్భంగా గోవా రాష్ట్ర క్రీడ శాఖ మంత్రి రమేష్ తవడ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారని జిల్లాలోని మహిళ గా ఈ గౌరవం అందుకోవడం సగర్వంగా ఉందని తెలిపారు ఈ అవకాశం రావడంతో తో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు మామిళ్ళ గూడెం గ్రామ పాఠశాల కు దక్కిన గౌరవ ప్రదమైన అవకాశం అని స్థానికులు వ్యాయమ ఉపాధ్యాయురాలు రేణుకను ప్రశంశించినట్లు తెలిపారు.

## గంగాధర క్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా



ఇల్లంతకుంట ఫిబ్రవరి 15 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ గంగాధర క్షేత్రంలో మహాశివరాత్రి జాతర మూడు రోజుల పాటు కనుల పండుగగా నిర్వహించారు. శనివారం రుద్రహోమం, గణపతి పూజతో పాటు పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం పటిక లింగానికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో చేశారు.సాయంత్రం పూర్వ వీధిలో శివపార్వతుల ఊరేగింపు నిర్వహించి, అనంతరం శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమాలు గంగాధర క్షేత్ర వ్యవస్థాపకుడు మూగు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ జాతరలో గ్రామస్తులు, పాలకవర్గం సభ్యులు, వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ ఎంపిక పై మాజీ చైర్మన్ భార్గవ్ కీలక కామెంట్స్

**- ఎంపీ, ఎమ్మెల్యే, పార్టీ నిర్ణయం మేరకే చైర్మన్ పదవి ఎన్నిక జరుగుతుంది**

మిర్యాలగూడ ప్రతినిధి ఫిబ్రవరి 15: (తెలంగాణ పత్రిక):-



నల్గొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంది 48 కౌన్సిలర్ స్థానాలకు గాను 31 స్థానాలను కైవసం చేసుకుంది కానీ చైర్మన్ ఎంపిక విషయంలో నలుగురి మధ్య పోటీ కొనసాగుతున్నట్లు సమాచారం కాగా మున్సిపల్ చైర్మన్ ఎన్నిక విషయంపై మాజీ మున్సిపల్ చైర్మన్ తిరు నగర్ భార్గవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు రోజుల నుండి సోషల్ మీడియాలో మున్సిపల్ చైర్మన్ ఎంపిక గురించి రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు. బీసీ సామజికవర్గానికి ఇవ్వాలి అని కొందరు ఆర్యవైశ్యులకు ఇవ్వాలి అని కొందరు, నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి కి ఇవ్వాలి అని కొందరు, ఏమో గత 10 సంవత్సరాలు ఆర్యవైశ్యులు చైర్మన్ గా ఉన్నారు. మళ్ళీ వాళ్ళకి ఎందుకు అని ప్రతి మనిషికి కులం ఉంటాది మాకు ఉంది మేము కులానికి ఆర్యవైశ్యలము. కాని ఈ ప్రాంతంలో సుమారుగా 60 సంవత్సరాలగా రాజకీయాల్లో మా కుటుంబం ఎస్సీ, బీసీ, మైనారిటీ ఓసి అన్ని వర్గాలతో కలసి పని చేస్తూ ఉన్నాము. మాకు ఏ అవకాశం వచ్చిన అది ప్రజల ఆసిస్సులతో వచ్చింది. కాని కులం పేరు మీద రాలేదు. 2014లో కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్స్ ముందుగా చైర్మన్ అభ్యర్థిగా నాగలక్ష్మిభార్గవ్ ని ప్రకటించి ఎన్నికలలో ప్రజల వద్దకు వెళ్ళింది 2020లో కూడ నన్ను ముందే ప్రకటించి ప్రజల వద్దకి వెళ్ళింది. గత రెండు మున్సిపల్ ఎన్నికలు ఎటువంటి కులాల మధ్యలో తగువులు లేవు. మా కుటుంబం పూర్తిగా రాజకీయలలో ఉన్న విషయం మీందరికి తెలుసు, మున్సిపల్ చైర్మన్ గా ఎంపిక అన్నది ఎంపీ, శాసనసభ్యులు, మరియు పార్టీ నిర్ణయం మేరకు ఎంపిక చేస్తారు. మున్సిపల్ చైర్మన్ కావాలని అడిగేవాళ్ళు పార్టీ కి ఎంత పనిచేసారు అని ఎంపీ, ఎమ్మెల్యే మరియు పార్టీ పెద్దలు ఆలోచించి ఎంపిక చేస్తారు. కానీ కామెంట్స్ పెట్టే వాళ్ళకి సూచన మీరు మీకు నచ్చిన వ్యక్తి పేరును చెప్పండి కులాల మధ్యలో పంచాయతీ పెట్టకండి ఎటువంటి వివాదహాస్పద కామెంట్స్ చేయకండి అని ఆయన అన్నారు.

## అంగరంగ వైభవంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 15.



కోటగిరి మండలంలోని దేవుని గుట్ట తండా గ్రామంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జన్మదిన పురస్కరించుకొని ఆలయ కమిటీ చైర్మన్ కోలా సీతారాం నాయక్, తాండ నాయక్ హేమ్లు, తాండ కారోబార్ గుగులోత్ దేవుల నాయక్ ఆధ్వర్యంలో 287వ. సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా ఆలయంలోని ప్రత్యేక పూజలు చేసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో ఆలయం వద్ద పూజలు చేసి కొబ్బరి కాయలను కొట్టారు. అనంతరం నాయక్ మేగవత్ హేమ్లా నాయక్ ఆలయ చైర్మన్ సీతారాం నాయక్ మాట్లాడుతూ దేశం గర్జించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత సంఘ సేవకులు బంజారా ప్రజల జీవితాలు జ్ఞాన జ్యోతిని వెలిగించిన మహోన్నత వ్యక్తి బంజారాల ఆరాధ్య దైవం ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని దేవుని గుట్ట గ్రామంలో గ్రామ పెద్దలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సేవాలాల్ మహారాజ్ చూపిన బాటలో బంజారులు సమాజంలో ముందుకు వెళుతున్నారన్నారు. ఆయన బంజారాలకు మద్యం మాంసం అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలన్నారు. జంతువులను ప్రకృతిని కాపాడుకోవాలన్నారు. నిజమైన భక్తితో బంజారులు ఎల్లవేళలా ఆలయాల వద్ద పూజలు చేస్తూ నిత్యం దైవ మార్గంలో నడవాలని సూచించారన్నారు. ప్రతి ఒక్కరికి గౌరవ మర్యాదతో పలకరిస్తూ గౌరవించాలన్నారు సేవాలాల్ మహారాజ్ చిన్నతనం నుండి సేవా గుణం కలిగిన మహా గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన యావత్ భారత దేశంలో తిరుగుతూ తాండాలలోని బంజర్లను ఏకతాటిపై తీసుకొచ్చి వారికి వాళ్ళ కుల సమాజాన్ని ఆచరణ సంస్కరణలు నేర్పుతూ నాయక్ కారోబార్ వ్యవస్థ తీసుకొచ్చిన మహా గొప్ప మహానుభావుడు అని కొనియాడారు. ఆయనను తాండావాసులు ఏనాటికి మర్చిపోలేరని ఆయన చూపించిన మార్గంలోనే మేమందరం నడుచుకుంటున్నామని గుర్తు చేశారు. నేడు ఆయన చూపించిన బాటలోనే బంజారా యువకులు ఉద్యోగాలు సంపాదించి వ్యాపార వృత్తిలో వస్తాయా రంగంలో వివిధ రంగాలలో స్థిరపడి జీవనం సాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శివ్ మహారాజ్ పౌరదేవి, స్థానిక సర్పంచ్ కొర్ర రవి నాయక్ తండా నాయక్ మెగావత్ హేమ్లు కారోబారి గూగులోత్ దేవుల ఆలయ కమిటీ చైర్మన్ కోలా సీతారాం కోటగిరి సర్పంచ్ బర్ల మధుకర్ కోటగిరి ఎస్సై సునీల్ మాజీ సర్పంచులు తుకారం శాంతాబాయి పుండలిక్ మాజీ ఎంపీటీసీ కోలాపకిరా నాయక్ కోటగిరి మండల అధ్యక్షులు వడిత్య తారాసింగ్ ఆలయ కమిటీ సభ్యులు సుభాష్ రవి తుకారం కిషన్ పకీర సోమ్లా లాల్ సింగ్ లక్ష్మణ్ నారాయణ గోపాల్ నారాయణ గ్రామ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భిక్కనూరు మండల కేంద్రంలో మహాశివరాత్రి వేడుకలు

**- దక్షిణ కాశీ శ్రీసిద్ధరామేశ్వరాలయం భక్తులతో కిటకిట**

భిక్కనూరు ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచినశ్రీసిద్ధరామేశ్వరా స్వామి సహయంబులింగం మహాక్షేత్రం మహాశివరాత్రి సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. దక్షిణకాశీగా పేరుగాంచిన ఈ ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు,అభిషేకాలు, రుద్రపారాయణాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం తో పాటు వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.నంది విగ్రహం, ప్రధాన గర్భగుడి పరిసరాలు పుష్పాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. అర్ధరాత్రి లింగాభిషేకం లింగోద్భవ సందర్భంగా ఆలయ ప్రాంగణం 'ఓం నమశ్శివాయ' నామస్మరణతో మార్మోగింది. భక్తులు ఉపవాస దీక్షలు ఆచరిస్తూ, జాగరణ నిర్వహిస్తూ భక్తి పరవశంలో మునిగిపోయారు. భక్తుల సౌకర్యార్థం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. తాగునీటి సదుపాయం, వైద్యశిబిరం,ప్రత్యేక దర్శన క్యూలైన్లు, పార్కింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పరిశుభ్రత చర్యలు చేపట్టారు. ఆలయ అర్చకులు కొడకండ్ల సిద్ధగిరి శర్మ, కొడకండ్ల రామగిరి శర్మ,న్యాలకంటి రాజేశ్వరశర్మ మహాశివరాత్రి ప్రాధాన్యాన్ని వివరించగా,భక్తులు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా భక్తుల సౌకర్యం కోసం అన్న ప్రసాద కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. మొత్తం మీద భిక్కనూరు దక్షిణ కాశీ శ్రీసిద్ధరామేశ్వరాలయం మహాశివరాత్రి సందర్భంగా ఆధ్యాత్మిక ఉత్సాహంతో కళకళలాడగా, శివనామస్మరణతో మండల కేంద్రం మార్మోగింది.

## మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వైద్య ఆరోగ్య సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



సంగారెడ్డి పటేల్ శివారులోని పసల్వాది గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వైద్య ఆరోగ్య సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు సంగారెడ్డి జిల్లా పసల్వాది గ్రామంలోని శ్రీ జ్యోతిర్వాసు విద్యాపీఠం ఆధ్వర్యంలో, భారతదేశంలోని ఎంతో ప్రతిష్టాత్మకంగా1008 నదులలో తీర్థ జలాలను సేకరించి చేపట్టిన జల లింగ అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో చేపట్టిన గరిక పూజలో భాగంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా నది జలాలతో కూడిన బిందెను తలపై పెట్టుకుని ఆమ్లాయ నమా చుట్టూ తిరిగి జల లింగానికి అభిషేకించారు. తదనంతరం ప్రజలందరూ అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొని ఓం నమశ్శివాయ, ఓం నమశ్శివాయ అంటూ జలాభిషేకానికి అభివాదం చేశారు.బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో సంగారెడ్డి పురవీధుల్లో ఉన్నటువంటి చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజలందరూ వచ్చి నదులలో తీర్థ జనాలను సేకరించిన జలలింగ బిషేకానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతివారు చూడవలసిన అటువంటి ఈ యొక్క అభిషేకాని కి పసల్ వారి గ్రామంలోని ప్రజలందరూ చుట్టుపక్కల గ్రామాల వారు సంగారెడ్డి ప్రజలు అందరూ హాజరై ఆశీర్వచనాలు తీసుకున్నారు. మా శివరాత్రి పర్వదినం కాబట్టి అందరూ ఓం నమశివాయ ఓం నమశివాయ అంటూ కీర్తనలు మరియు పాటలు పాడుతూ ఊరేగింపుగా వెళ్లారు. పరమేశ్వరునికి మానవుడు ఉండడమే గాక మహాశివరాత్రి పర్వదినాన 1008 నదులలో తీర్థ జలాలను సేకరించినటువంటి బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి గారిని మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రశంసించారు.ఇంత పెద్ద పనులు చేయడం సిద్ధాంతాలకు మాత్రమే సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.

# జిల్లాలో ఘనంగా జరిగిన మహా శివరాత్రి ఉత్సవాలు

– శివ నామంతో మారు మోగిన దోమకొండ

కామారెడ్డి ,ఫిబ్రవరి 15, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో మహాశివరాత్రి ఉత్సవాలు ఆదివారం రంగరంగ వైభవంగా జరిగాయి కామారెడ్డి జిల్లాలో తాడువాయి మండలం సంతాయిపేటలో భీమేశ్వరాలయం మద్దికుంట బుగ్గ రామలింగేశ్వర ఆలయం దోమకొండ లోని మహదేవుని ఆలయం శివరాం మందిరం కామారెడ్డి లోని శివాలయం తో పాటు వివిధ ఆలయాల్లో రంగ రంగ వైభవంగా మహా శివరాత్రి పర్వదినాన్ని సందర్భంగా భక్తులు పండగను జరుపుకున్నారు ఉదయం నుండి కొత్త బట్టలు ధరించి ఆలయాల ప్రత్యేక పూజలు నిర్వహించి ఉపవాస దీక్షలు చేపట్టారు మా శివరాత్రి సందర్భంగా ప్రతి యేట దోమకొండ మండల కేంద్రంలోని గడికోటలో కోట వారసులు సాయంత్రం తొమ్మిది గంటల నుండి సాంస్కృతి కార్యక్రమాలు కళాకారుల బృందంతో నిర్వహించారు ఈ ఉత్సవాలను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు ఈ సందర్భంగా గడికోటను మా దేవుని ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు పూలతో అలంకరించడంతో భక్తులను ఆకర్షించాయి. శివరాం మందిరంలో శుక్రవారం నుండి నాలుగు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుంది ఈ ఆలయం దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నందున ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారు ఆదివారం ఉదయం భక్తులు ఆలయాన్ని దర్శించి ఉపవాస దీక్షలు తీసుకొని శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అర్ధరాత్రి వరకు శివలింగాన్ని దర్శించుకుని శివ భక్తిలో మునిగితేలారు. అర్ధరాత్రి తర్వాత విద్యుత్ దీపాలు పూలతో అలంకరించిన రెండు రథాల పై ఉత్సవ విగ్రహాలను ఉంచి ఆలయం నుండి బస్టాండ్ వరకు ఊరేగించడం అనంతరం బస్టాండ్‌లో లంక దహనం నిర్వహించారు ప్రతి ఏటా ఈ లంకా దహనం బాణాసంచా పేలుళ్లను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సైతం వేలాది మంది తరలివచ్చారు. మహాశివరాత్రి ఉత్సవాలలో గ్రామ పెద్దలు ఆయా పార్టీల నాయకులు శివరాం మందిరం ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

# వీణవంకలో వైభవంగా సాగిన మహా శివరాత్రి మహోత్సవాలు

– శివ స్మరణతో మారుమోగిన శైవ క్షేత్రాలు..

– సామూహిక అభిషేకంలో పాల్గొన్న భక్తులు..

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 15 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని వీణవంక, నర్సింగాపూర్, వల్బాపూర్, కనపర్తి, చల్లూరు, రెడ్డిపల్లి, మామిడాల పల్లి, గన్ముకుల గ్రామాలలో శివరాత్రి ఉత్సవాలు ఆదివారం వైభవంగా సాగాయి. భక్తులు బ్రహ్మ ముహూర్తం లో నిద్రలేచి,గంగా స్నానమాచరించి, నూతన వస్త్రాలు ధరించి ఉదయం నాలుగు గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామి వారిని పంచమృతాలతో, పుష్పాలతో, పసుపు, కుంకుమ, గంధం వేస్తూ స్వామివార్లను భక్తిశ్రద్ధలతో అభిషేకం చేశారు. శివరాత్రి మహోత్సవాలు వీణవంక మండల కేంద్రంలోని, అతి పురాతన ప్రాచీన దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన శివాలయంలో శివరాత్రి మహోత్స వాలు వేములవాడ రాజన్న దేవాలయాన్ని తలపించేలా, రాజగోపురం, కళ్యాణ మండపం, సామూహిక అభిషేకాల ఏర్పాట్లు, ఆలయ చైర్మన్ రామిడి శ్రీధర్ ఆధ్వర్యంలో భక్తులకు ఏ లోటు రాకుండా ఘనంగా ఏర్పాట్లు చేశారు. భక్తులు క్యూ లైన్ లో నిలబడి దర్శనం చేసుకున్నందుకు ఏర్పాటలో భాగంగా, ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనాన్ని కల్పిస్తూ, నవగ్రహాల దర్శనాన్ని కల్పిస్తూ, భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తులు స్వామి వారికి అభిషేకం అనంతరం టెంకాయ కొట్టి మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులు సామూహిక అభిషేకం కుటుంబ సమేతంగా చేసేందుకు వాలంటర్లను సైతం ఏర్పాట్లు చేసి, భక్తులకు మంచినీటి సౌకర్యంతో పాటు, సకల సౌకర్యాలు కల్పించారు. భక్తులు ఫోటోలు దిగేందుకు వీలుగా అలంకరణలు, చిన్నారులను ఆకట్టుకునే విధంగా అలంకరణలు చేశారు.వేద పండితులు శ్రీ గూడ జగదీశ్వర శర్మ ఆధ్వర్యంలో సామూహిక అభిషేకం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 2గంటల వరకు శివ నామస్మరణ చేస్తూ, కాశీ క్షేత్రాన్ని తలపించింది. భక్తుల రద్దీతో దక్షిణ కాశీగా పిలవబడే వేములవాడ క్షేత్రాన్ని మైమరిపించింది. భక్తులు భక్తిశ్రద్ధలతో అభిషేక ప్రియున్ని భక్తిశ్రద్ధలతో శివనామ స్మరణతో ఘనంగా కుటుంబ సమేతంగా అభిషేకం జరిపారు. అనంతరం వీణవంక శ్రీ వెంకటరమణ ఎలక్ట్రికల్స్ వారి ఆధ్వర్యంలో అంబుజా సిమెంట్ సహకారంతో భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఉత్సవాలలో భాగంగా వీణవంక గ్రామానికి చెందిన గద్వాల సిటీఓ గా విధులు నిర్వహిస్తున్న, ఓరేం విజయ్ కుమార్ కుమార్తెలైన సిరి– సాయి ల కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను అబ్బుర పరిచింది. సాయంత్రం భజన మండలి ఆధ్వర్యంలో భక్తి గీతాలు భక్తులను మనోరంజింప చేశాయి. రాత్రి 9 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. రాత్రి 12 గంటలకు



లింగద్భవ కాలము, పుణ్యకాలం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. అనంతరం భక్తులు శివుడికి మారేడు దళం సమర్పిస్తూ, శివనామస్మరణ చేస్తూ, తమ ఇండ్లలోని దీపం వెలిగించి జాగరణను ఆచరించారు. ఈ మహాశివరాత్రి మహోత్సవాలలో గ్రామ సర్పంచ్ దాసరపు సరోజన– రాజేంద్ర ప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ లత– శ్రీనివాస్, ఆలయ చైర్మన్ రామిడి శ్రీధర్, వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు, వ్యాపారస్తులు, గ్రామస్తులు, భక్తులు, కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

– ఆధ్యాత్మిక దృక్పథం సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడడానికి సేవాలాల్ కృషి గొప్పది ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 15:(తెలంగాణ పత్రిక):–



మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బంజారాల ఆరాధ్య దైవం సద్గురు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి కార్యక్రమంలో సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి మహా భోగ్ బండార్ భండార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్, బంజారాల రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, ఎఫ్ఏఓ మాలోతు బాలాజీ నాయక్, మండల విద్యాధికారులు ధీరావత్ ధర్మానాయక్, భూక్యా లక్ష్మణ్ నాయక్, లావూరి వెంకన్న, టీజీయుస్ జిల్లా అధ్యక్షులు కుర్ర కృష్ణ కాంత్ నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాణావత్ సైదులు నాయక్, రాష్ట్ర కార్యదర్శి ఉపాధ్యక్షులు మూడ్ తిరుపతి నాయక్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సేవాలాల్ బాల్యంలోనే వేదాలు, శాస్త్రాలు, అనేక భాషల్లో నిపుణుడయ్యారు. ఆయుర్వేదం, నేచురోపతి వంటి వైద్య విద్యల్లో నైపుణ్యం సాధించారు. సమాజంలో వ్యాపించిన మూఢాచారాలు, మంత్రతంత్రాలు, పశు బలిదానాలు, వంటివాటిని వ్యతిరేకించారు. మానవ సేవే మాధవ సేవ అని చాటి చెప్తూ ఆదివాసీలు, గిరిజన జాతుల సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేశారు. చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ హైదరాబాద్‌కు వచ్చి కలరా మహమ్మారిని నిర్మూలించారని, అందుకు గాను నిజాం పాలకులు బంజారాహిల్స్ ప్రాంతంలో సేవాలాల్ పశువుల మేతకు అనుమతి ఇచ్చారని చెప్తారు. ఆయన ఆత్మగౌరవం, సమానత్వం, ప్రకృతి పరిరక్షణ బోధనలు గిరిజన సమాజానికి మార్గదర్శకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బాలు నాయక్, గోపి నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ లు చిలుకూరు బాలు, దేశిడి శేఖర్ రెడ్డి, ఆడోత్ అశోక్, టీజీయుస్ నాయకులు శ్రీను నాయక్, హరి నాయక్, కిరణ్ నాయక్, భాష నాయక్, చీనా నాయక్, సక్రు నాయక్, రాజు నాయక్, హనుమా నాయక్,శంకర్ నాయక్, వినోద్ కుమార్, మోతిరామ్, రంగా నాయక్, అంజి,గిరిజన సంఘం నాయకులు రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వరుసగా నాలుగోసారి విజయంతో దండాబత్తుల ఆదిలక్ష్మి విజయం

– ప్రజల విశ్వాసానికి నిదర్శనమని నాయకుల అభినందనలు

అశ్వారావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 15, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట ప్రాంతంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో దండాబత్తుల ఆదిలక్ష్మి వరుసగా నాలుగోసారి ఘన విజయం సాధించి మరోసారి ప్రజల విశ్వాసాన్ని చాటుకున్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుండటమే ఈ విజయానికి ప్రధాన కారణమని స్థానిక నాయకులు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించడం, కాలనీ అభివృద్ధి పనులు చేపట్టడం, ప్రజలతో సన్నిహితంగా మెలగడం వల్లే ఆమెకు ప్రజలు మళ్లీ అవకాశం కల్పించినట్లు స్థానికులు తెలిపారు. విజయం అనంతరం ఆదిలక్ష్మికి అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా దండాబత్తుల ఆదిలక్ష్మి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి వరుసగా నాలుగోసారి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి సేవ చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.




## ఏటూరునాగారం మూడవ వార్డులో క్షుద్ర పూజ కలకలం.

– బయాందోళనలో కాలనీ వాసులు.

ఏటూరునాగారం , ఫిబ్రవరి 15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:



ఏటూరునాగారం మండల కేంద్రంలోని 3 వ వార్డు కు చెందిన మహమ్మద్ గౌస్ ఆటో డ్రైవర్ ఇంటిని టార్గెట్ చేస్తూ గుర్తు తెలియని వ్యక్తులు గత నెల అమావాస్య రోజున పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, కొబ్బరికాయ పూల దండల తీసుకొచ్చి రాత్రి సమయంలో ఇంటి ముందు వేశారు. రంజాన్ పండుగ దగ్గర పడుతున్న క్రమంలో ఇంటిలోని మహిళలు ఇల్లంతా శుభ్రం చేస్తుండగా ఆదివారం రోజున ఇంటి గుమ్మం సజ్జల మీద నల్ల జీడి గింజలు, నల్ల జీలకర్ర ఒక పేపర్ లో వేసి సజ్జ మీద ఎవరి లేని సమయంలో పెట్టీ వెళ్ళారు. ఇల్లు శుభ్రం చేస్తున్న గృహిణి చూసి షాక్ అయ్యారు. ఈ విషయాన్ని భర్త గౌస్ కి చెప్పడంతో చుట్టూ పక్కనవాళ్ళను పిలిచి చూపించారు. క్షుద్ర పూజల కలకలంతో చుట్టూ ప్రక్కన ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## తిరుమలకుంట కాలనీలో స్వయంభు శ్రీ గట్టు పోతురాజు స్వామి 16వ వార్షికోత్సవం ఘనంగా స్వామి దర్శనం

– అశ్వారావుపేట ఎస్సై



అశ్వారావుపేట ఆర్ సి , ఫిబ్రవరి 15, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట పట్టణంలోని తిరుమలకుంట కాలనీలో వెలసిన స్వయంభు శ్రీ గట్టు పోతురాజు స్వామి వారి 16వ వార్షికోత్సవ మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ఎస్సై ఆలయానికి విచ్చేసి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఎస్సైకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన, ప్రాంత ప్రజల శాంతి సౌఖ్యాలు నెలకొనాలని స్వామి వారిని ప్రార్థించారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా భక్తుల భారీ రద్దీ నెలకొనగా, ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల కుంట ప్రెసిడెంట్ కోర్స రాజేష్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య..

– నిరుపేద కుటుంబానికి రూ 2000 ల ఆర్థిక సహాయం..



వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 15( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎలుబాక సరళ అనారోగ్యం తో మరణించగా, విషయం తెలిసిన వెంటనే రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య హుటాహుటిన వెళ్లి మృతిపట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, తక్షణ సహాయ నిమిత్తం మృతురాలి భర్త,కుమారులకు 2000 రూపాయలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంలో మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య వెంట ఎలుబాక తిరుపతి, చారి,వినయ్, సతీష్, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## శ్రీ ఏక చక్రేశ్వర ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు.

తెలంగాణ పత్రిక: ఫిబ్రవరి 15. బోధన్ మండలం:

బోధన్ పట్టణంలోని మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏక చక్రేశ్వరా శివాలయంలో భక్తులు తెల్లవారుజాము 4 గంటల నుంచే ఆలయాలకు తరలివచ్చి శివ పార్వతులను దర్శించుకున్నారు. ప్రధాన గర్భగుడి పరిసరాలు పుష్పాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. అర్ధరాత్రి లింగాభిషేకం లింగోద్భవ సందర్భంగా ఆలయ ప్రాంగణం 'ఓం నమశ్శివాయ' నామస్మరణతో మార్మోగింది. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అర్చనాలు జరిపించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాల వద్ద పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాటు చేశారు .భక్తుల సౌకర్యార్థం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. తాగునీటి సదుపాయం, వైద్యశిబిరం ,ప్రత్యేక దర్శన క్యూలైన్లు,పార్కింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. స్థానిక భక్తులు ఉపవాస దీక్షలు ఆచరిస్తూ,జాగరణ నిర్వహిస్తూ భక్తి పరవశంలో మునిగిపోయారు. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారి ఆశీర్వాదాల కు కృప పాత్రులైనారు.

## ఆదియోగి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఆలయ కమిటీ దాత చైర్మన్ రాజశేఖర్ పద్మశ్రీ వీణ.



కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 15.

కోటగిరి మండలంలోని లింగాపూర్ గ్రామం గన్నారం శివారులోని నూతనంగా నిర్మించబడిన అడికేస్ లింగమయ్య దేవస్థాన ఆవరణలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆడికేష్ లింగమయ్య దేవాలయ నిర్మాణ దాత ఆలయ కమిటీ చైర్మన్ మమ్మలనేని రాజశేఖర్ పద్మశ్రీ వీణ చేతుల మీదుగా ఆదియోగి విగ్రహాన్ని ఆవిష్కరించారు. దేవాలయంలో ఉదయం నుండి రుద్రాభిషేకాలు ప్రత్యేక పూజలు పార్వతి పరమేశ్వరుని కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్చారణ భజంత్రీలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మొక్కులను తీర్చుకున్నారు. రాత్రివేళ ప్రతి సంవత్సరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అగ్నిగుండం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఉపవాస భక్తుల కొరకు మంగళవారం నాడు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణదాత ఆలయ కమిటీ చైర్మన్ మమ్మలనేని రాజశేఖర్ పద్మశ్రీ వీణా దంపతులు లింగాపూర్ గ్రామ సర్పంచ్ దేగాం హన్మంతు గన్నారం సర్పంచ్ శారద రాజప్ప పటేల్ అడకస్పల్లి సర్పంచ్ రామకృష్ణ కోటగిరి సర్పంచ్ బర్ల మధుకర్ కొత్తపల్లి సర్పంచ్ పుప్పల గంగారం శ్రీనివాస్ రావు వెనిగళ్ళ సుధీర్ బాబు మూలే రమణారెడ్డి ఓలే లింగప్ప వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పూజారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా జోగులాంబ అమ్మవారి ఆలయంలో బాలబ్రహ్మేశ్వర స్వామివారిని & అమ్మవారిని దర్శించుకున్న



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)15/02/26

జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్‌లో తుంగభద్ర నది ఒడ్డున వెలసిన జోగులాంబ అమ్మవారి అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో మహాశివరాత్రి సందర్భంగా బాల బ్రహ్మేశ్వర స్వామివారికి & అమ్మవారికి నేడు ప్రత్యేక పూజా కార్యక్రమాలు గుడి కమిటీ నిర్వహించింది.ఈ పూజలో ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే , "నేడు మహాశివరాత్రి ఆదివారం పడడం విశేషం. ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా అలంపూర్ నియోజకవర్గ ప్రజలు కుటుంబ సభ్యులతో సమేతం వచ్చి స్వామివారిని దర్శించుకోవాలి. అప్పుడు స్వామివారి అనుగ్రహం, ఆశీస్సులు మీ మీ కుటుంబాలపై ఎల్లవేళలా నిలిచి ఉంటాయి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు జరగనున్న గద్వాల మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక నిర్వహణ కార్యాచరణ



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)15/02/26

నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మల్లు రవి గారితో గద్వాల జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ రాజీవ్ రెడ్డి, గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చర్చించడం జరిగింది.

## మానవత్వానికి నిదర్శనండ ప్రమాదాల నివారణకు స్వంత ఖర్చులతో సేవ చేస్తున్న పోలీస్ కానిస్టేబుల్

– జాతీయ రహదారి పక్కన పిచ్చిమొక్కల తొలగింపు పనులు చేపట్టిన అశ్వారావుపేట పోలీస్

అశ్వారావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 15, తెలంగాణ పత్రిక.



ప్రజల భద్రతే ప్రధాన ధ్యేయంగా భావిస్తూ అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ కునుసోతు వెంకన్న మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తున్నారు. జాతీయ రహదారి ఇరువైపులా అధికంగా పెరిగిన పిచ్చిమొక్కలు వాహనదారులకు ప్రమాదకరంగా మారుతున్న నేపథ్యంలో, ఎలాంటి అధికారిక ఆదేశాల కోసం ఎదురుచూడకుండా స్వయంగా ముందుకొచ్చి వాటి తొలగింపు పనులు చేపట్టారు. జాతీయ రహదారి పై మలుపులు, రోడ్డు పక్కల దట్టంగా పెరిగిన మొక్కలు వాహనాల రాకపోకలను స్పష్టంగా కనిపించనివ్వకపోవడంతో తరచూ ప్రమాదాలకు అవకాశం ఏర్పడుతోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో మరియు వేగంగా ప్రయాణించే వాహనాలకు ఇవి ప్రమాదకారకంగా మారుతున్నాయని స్థానికులు పలుమార్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని గమనించిన కానిస్టేబుల్ వెంకన్న, ప్రజల ప్రాణ రక్షణే ముఖ్యమని భావించి తన సొంత ఖర్చులతో జేసీబీ యంత్రాన్ని అద్దెకు తీసుకుని పిచ్చిమొక్కల తొలగింపు పనులను ప్రారంభించారు. రహదారి రెండు వైపులా మొక్కలను తొలగిస్తూ వాహనదారులకు స్పష్టమైన వీక్షణ లభించేలా చర్యలు చేపడుతున్నారు. స్థానిక ప్రజలు, వాహన దారులు ఆయన సేవలను ప్రశంసిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకొచ్చారని అభినందిస్తున్నారు. సాధారణంగా ప్రభుత్వ పనిగా భావించే ఈ కార్యక్రమాన్ని వ్యక్తిగత బాధ్యతగా తీసుకుని చేయడం నిజమైన ప్రజాసేవ అని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, ప్రమాదాల నివారణ కోసం చేసిన ఈ చర్యలు అనేక ప్రాణాలను కాపాడగలవని తెలిపారు. ఇటువంటి సేవా భావం ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయ పడ్డారు. ప్రజల భద్రత కోసం విధులకు అతీతంగా సేవ చేస్తున్న కానిస్టేబుల్ వెంకన్న చర్యలు ప్రస్తుతం అశ్వారావుపేట ప్రాంతంలో ప్రశంసలు అందుకుంటున్నాయి.

## ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

కోదాడ :ఫిబ్రవరి 15 (తెలంగాణపత్రిక)



బంజారాల ఆరాధ్యదైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను కోదాడ పట్టణ బాలాజీ నగర్ కు చెందిన నవ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా గుత్తి మండలం లోని రాంజీనాయక్ తండాలో జన్మించారు.ఆయన తండ్రి భీమానాయక్, తల్లి ధర్మిణి బాయి.చిన్ననాటి నుంచే సేవాలాల్ మహారాజ్ దయ, కరుణలకు ప్రతీకగా నిలిచారని వక్తలు తెలిపారు. పశువులను మేపడానికి వెళ్లే సమయంలో తల్లి ఇచ్చిన చద్దిని ఆకలితో ఉన్నవారికి పెట్టి, అడవిలో దొరికే బంకమట్టితో రొట్టెలు చేసుకుని తినేవారని చెప్పారు. ఈ అసాధారణ ప్రవర్తన తల్లిదండ్రులకు, తండా ప్రజలకు ఆశ్చర్యం కలిగించేదని పేర్కొన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం, దాహంతో ఉన్నవారికి నీరు ఇవ్వాలని, దారి తప్పిన వారికి సరైన మార్గం చూపించాలని, సహాయం కోరినవారికి అండగా నిలవాలని సేవాలాల్ మహారాజ్ బోధించారని అన్నారు.అలాగే, క్షణాల్లోనే మాటలు ఖండాంతరాలకు చేరుతాయని, భవిష్యత్తులో నీళ్లను కూడా డబ్బుతో కొనాల్సిన పరిస్థితి వస్తుందని, ఎడ్లు లేకుండానే బండ్లు నడిచే కాలం వస్తుందని ఆయన ముందే చెప్పినట్లు వివరించారు.సేవాలాల్ మహారాజ్ మహిమలపై అనేక కథనాలు ఉన్నాయని, ఆయన జీవితం యావత్ సమాజానికి ఆదర్శప్రాయమని వక్తలు కొనియాడారు. గోర్బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చాలని, సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని పార్లమెంటులో ప్రతిష్ఠించాలని, ఆయన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని బంజారా నాయకులు డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించి, ప్రభుత్వ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ బంజారా నాయకులు, యువకులు పాపా నాయక్, కోటియా నాయక్, రాజు నాయక్, రవి నాయక్, యువ నాయకుడు నాగేందర్ నాయక్, యువ నాయకుడురాము నాయక్, రాజు నాయక్, నవ చైతన్య యూత్ సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

## టీటీడీ జెఈవో శరత్ నాయక్ కు ఘనంగా సన్మానం..

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 15:(తెలంగాణ పత్రిక):-



తిరుమల తిరుపతి దేవస్థానం జూనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆడావత్ శరత్ నాయక్ ఆదివారం దామరచర్ల మండల కేంద్రానికి రాగా బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి పేరుతో గల శాలువా,పూలదండ తో ఘనంగా సన్మానించారు. తెలంగాణకు చెందిన ఒక మాజీ ఐఏఎస్ అధికారికి తిరుమల తిరుపతి దేవస్థానం జూనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి (జెఈఓ)గా నియామకం చేయడం ఆయన సమర్ధతకు, పనితనానికి నిదర్శనమని అన్నారు. ఒక గిరిజన అధికారికి ఉన్నతమైన టీటీడీ జెఈఓ గా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియమించడం హర్షణీయమని పేర్కొన్నారు. జేఈవోగా నియామకమైన శరత్ భవిష్యత్తులో టీటీడీలో ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో నాయకులు స్కైలాబ్ నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు జైత్రం నాయక్, డాక్టర్ జితేందర్, సైదా నాయక్, బంజారా సంఘం నాయకులు సీతారాం నాయక్, మాత్రు నాయక్, రఘు నాయక్, బన్సీలాల్ నాయక్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసిన వడ్డేపల్లి శ్రీనివాసులు మరియు కౌన్సిలర్లు.



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)15/02/26

వడ్డేపల్లి మున్సిపాలిటీలోని సింహం గుర్తు పై గెలిచిన వడ్డేపల్లి శ్రీనివాసులు గారి వర్గం సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసి మునిసిపాలిటీ అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు. మునిసిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తామని సీఎం గారు హామీ ఇచ్చారు. వడ్డేపల్లి శ్రీనివాసులు గారు మాట్లాడుతూ పార్టీ మారినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదు, మేము ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ లోనే ఉన్నాం అని ఆయన మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారు మరియు వడ్డేపల్లి శ్రీనివాసులు గారు పాత మిత్ర బంధాలు గుర్తుచేసుకొని కొద్దిసేపు ముచ్చటించారు.

## సిద్దిపేట జిల్లాలో సంచరిస్తున్న "పెద్దపులి"

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15 (తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా కేంద్రం సమీపంలోని చుట్టుపక్కల ప్రాంతాల్లో పెద్ద పులి సంచారం అధికారులకు పెను సవాల్‌గా మారిందనే చెప్పాలి. జిల్లాలోని నంగునూరు, కోహెడ, బెజ్జంకి మండలాల్లోని పలుప్రాంతాల్లో సంచరిస్తూ చిన్నకోడూరు మండల పరిధిలోకి ప్రవేశించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇదిలా ఉండగా చిన్నకోడూరు మండలంలోని మాచాపూర్ – విఠలాపూర్ గ్రామాల మధ్య ఆదివారం ఉదయం 6 నుండి 7 గంటల ప్రాంతంలో పులి సంచరించినట్లు అటవీశాఖ అధికారులు ధృవీకరించారు. సమాచారం అందుకున్న సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, స్థానిక ఎస్ఐ చంద్రమోహన్ తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఏసిపి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పులి సంచారం నేపథ్యంలో మాచాపూర్, విటలాపూర్, రంగయపల్లి మరియు ఎల్లాయపల్లి గ్రామాల ప్రజలు, ముఖ్యంగా రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. రైతులు, గ్రామస్తులు రాత్రి సమయాల్లో పొలాల వద్దకు ఒంటరిగా బయటకు వెళ్లకూడదనీ సూచించారు. అత్యవసరమైతే పగటి పూట కూడా కనీసం ముగ్గురు, నలుగురు కలిసి గుంపులుగా వెళ్లాలి. వెళ్లేటప్పుడు శబ్దం చేస్తూ లేదా పాటలు పాడుతూ వెళ్లడం శ్రేయస్కరం. పశువులను అడవి ప్రాంతానికి లేదా పులి సంచరించినట్లు భావిస్తున్న పొలాల వైపు తోలుకెళ్లవద్దు. పులి అడుగుజాడలు గానీ లేదా పులి ఎక్కడైనా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలి. స్వయంగాపట్టుకోవడానికి లేదా వేటాడటానికి ప్రయత్నించవద్దని తెలియజేశారు. ప్రజల రక్షణే మా ప్రాధాన్యత.... అటవీ శాఖ అధికారులతో కలిసి గాలింపు చర్యలు చేపట్టామని. ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143